TGTEL/25/A0880

# నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY




మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 86 సోమవారం, ఏప్రిల్ 20, 2026, పేజీలు - 08 వెల : 4/-

# తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్..
## ఇకపై వారికి కూడా పెన్షన్లు..

**హైదరాబాద్, ఏప్రిల్ 19:** తెలంగాణలోని భవన నిర్మాణ రంగం సహా అన్ని రంగాల కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. కార్మికులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. అందుకు తగినట్టుగా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 19 ఆదివారం సిద్దిపేటలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ పలు కీలక హామీలు ఇచ్చారు.రాష్ట్రంలోని భవన నిర్మాణ రంగ కార్మికులను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. వారి పెన్షన్ల అంశంపై ఈ మేరకు మంత్రి వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే వీరికి పింఛన్లు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాక రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో కార్మిక సంఘాల కోసం ప్రత్యేక భవనాలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సింగరేణి కార్మికుల సంక్షేమానికి మా నాన్న కాక వెంకటస్వామి తీవ్రంగా కృషి చేశారని.. అప్పట్లో పీవీ నరసింహారావుతో కొట్లాడి సింగరేణి



భూముల రక్షణ, కార్మికుల పెన్షన్లకు కృషి చేశారని మంత్రి గుర్తు చేశారు.

కాకా వెంకటస్వామి మార్గంలోనే కార్మికుల సంక్షేమం కోసం పనిచేస్తానని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలోని హమాలీల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు. అంతేకాక త్వరలోనే లేబర్ బోర్డును పూర్తిగా పునరుద్ధరిస్తామని.. ఆపై లేబర్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు, ప్రమాద బీమాతోపాటుగా ఇతర సంక్షేమ పథకాలు అందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.
ఇక కార్మికులకు యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ ను రూ. 10 లక్షలకు పెంచినట్లు మంత్రి వివేక్ వెంకటస్వామి గుర్తు చేశారు. గిగ్ వర్కర్ల భద్రత కోసం గిగ్ వర్కర్స్ చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టినట్లు తెలిపారు. జర్మనీ పర్యటనలో భాగంగా కార్మికులకు విదేశాల్లో ఉద్యోగాల కల్పనకు రూ.90 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. ఈ మేరకు భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ల విషయంపై త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

### బాహుబలికి కట్టప్ప.. భారత్ కు రష్యా..
## అమెరికా, చైనాకు చావు దెబ్బే..!



**న్యూఢిల్లీ :**ప్రపంచ దేశాల్లో భారత్ కు చిరకాల మిత్రుడు ఎవరైనా ఉన్నారంటే అది రష్యానే.. దశాబ్దాలుగా ఇరు దేశాల మధ్య సంబంధాలు బలమైనవి.. నమ్మకమైనవిగా ఉంటూ వస్తున్నాయి. ఇరు దేశాల మధ్య ఉన్న భాగస్వామ్యాన్ని అని పిలుస్తుంటారు. భారత్ కు ఏ కష్టమొచ్చినా వెంటనే స్పందించే దేశం రష్యా.. భారత్ కు ప్రపంచంలోనే అతిపెద్ద ఆయుధ సరఫరాదారుగా రష్యా ఉన్న సంగతి తెలిసిందే. పాకిస్థాన్ పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో రష్యా కు చెందిన ఎస్-400 మిసైల్ డిఫెన్స్ సిస్టమ్ తో భారత్ ఈ ఆపరేషన్ ను దిగ్విజయంగా పూర్తి చేసింది. పాకిస్థాన్ సంధించిన వందలాది డ్రోన్ లను ఎస్-400 వ్యవస్థ సులభంగా కూల్చివేసింది. దాంతో ఆపరేషన్ సింధూర్ లో భారత్ విజయం సాధించింది.ఇక అలాగే రష్యా నుంచి భారత్ ముడి చమురును దిగుమతి చేసుకుంటోంది. అమెరికా ఆంక్షలు విధించినా భారత్ మాత్రం రష్యాతో మైత్రిని కొనసాగిస్తూనే వచ్చింది. తాజాగా ఇరు దేశాల మధ్య మరో బిగ్ డిఫెన్స్ డీల్ కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం.. భారత్, రష్యా దేశాలు ఒకరి భూభాగంలో మరొకరు తమ సైన్యాన్ని మోహరించుకోవచ్చు. ఈ విధానాన్ని రెసిప్రోకల్ ఎక్స్ ఛేంజ్ ఆఫ్ లాజిస్టిక్స్ అగ్రిమెంట్ అని అంటారు. తాజాగా ఇరు దేశాలు ఈ ఒప్పందంపై సంతకాలు చేయడంతో ఇది అమల్లోకి వచ్చింది.భారత్- రష్యా మధ్య కుదిరిన ఈ ఒప్పందం ప్రకారం.. రెండు దేశాలు గరిష్టంగా తమ తమ భూభాగాల్లో 3 వేల మంది వరకు సైనికులను మోహరించుకోవచ్చు. అలాగే 10 యుద్ధ విమానాలను రంగంలోకి దింపే అవకాశం ఉంది.

# రేవంత్ రెడ్డి అబద్దాల పునాదులపైనే సీఎం అయ్యారు

**హైదరాబాద్, ఏప్రిల్ 19:** అబద్దాలు, మోసాలనే నమ్ముకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'అభినవ గోబెల్స్' అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. అబద్దాలు, మోసాలు చేసే వారినే ప్రజలు నమ్ముతారని బహిరంగంగా ప్రకటించిన రేవంత్ రెడ్డి.. ఆ అబద్దాల పునాదులపైనే ముఖ్యమంత్రి అయ్యారని విమర్శించారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని, రాష్ట్రంలోని ప్రతి మహిళలకు ప్రతినెలా రూ.2500లు చెల్లిస్తామని, తులం బంగారం, స్కూటీ ఇస్తామని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక తూట్లు పొడిచారని మండిపడ్డారు. ఈ మేరకు ఆదివారం మీడియాకు ఒక ప్రకటనను విడుదల చేశారు. ఆ ప్రకటనలోని అంశాలిలా ఉన్నాయి.'సీఎం రేవంత్ రెడ్డికి నిజం చెబితే తల వెయ్యి ముక్కలవుతుందనే శాపం ఉన్నట్లుంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తరహాలోనే దొంగ హామీలు, పచ్చి అబద్దాలతో ప్రజలను మభ్యపెడుతూ పాలనను కొనసాగిస్తున్నారు. నిజాయితీగా పనిచేసే నాయకులపై బురద చల్లడం ఆయనకు అలవాటుగా మారింది. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లు ఆమోదం ద్వారా చట్ట సభల్లో మహిళలకు 33



శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ప్రతి రాష్ట్రానికి 50 శాతం ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు పెంచి దక్షిణాదికి న్యాయం చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం చిత్తశుద్ధితో పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెడితే ఇండీ కూటమి నేతలు బిల్లును అడ్డుకున్నారు. ఈ విషయంలో లేనిపోని విష ప్రచారం చేసి మహిళా బిల్లును అడ్డుకోవడంలో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. డీలిమిటేషన్‌తో దక్షిణాదికి నష్టం జరగబోతోందని తప్పుడు ప్రచారాలకు తెరదీసి ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు పెరగకుండా కుట్రలు చేశారు' అని ఆయన తెలిపారు.
'జనాభా ప్రాతిపదికన సీట్లు పెంచితే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నది వాస్తవం. దీనిని దృష్టిలో ఉంచుకునే మోదీ ప్రభుత్వం ప్రతి రాష్ట్రానికి 50 శాతం సీట్లు పెంచడం ద్వారా దక్షిణాదికి మేలు చేయాలని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిర్ణయించి రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెడితే, ఇండీ కూటమి పేరుతో అడ్డుకున్న కాంగ్రెస్ నేతలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. ఈ బిల్లును అడ్డుకోవడం ద్వారా రేవంత్ రెడ్డి తోపాటు తమిళనాడు సీఎం స్టాలిన్ సహా ఇండీ కూటమి నేతలు దక్షిణాదికి ఉన్న అవకాశాలకు గండికొట్టారు. దక్షిణాదికి తీరని నష్టం చేశారు. ముఖ్యంగా కుటిల రాజకీయాలతో మహిళల కలలను కల్లలు చేశారు. మహిళా బిల్లును అడ్డుకుని ఏదో సాధించామని సంబురాలు చేసుకుంటున్నారు' అని సంజయ్ పేర్కొన్నారు.'తెలంగాణ మహిళలతోపాటు దేశంలోని 70 కోట్ల మహిళలెవరూ ఇండీ కూటమి చేసిన అవమానాన్ని ఎన్నటికీ మర్చిపోరు. అతి త్వరలోనే రేవంత్ రెడ్డిసహా ఇండీ కూటమి నేతలు తగిన మూల్యం చెల్లించుకోవడం ఖాయం.

## సిరిసిల్లలో కేటీఆర్ పర్యటన..
### బొప్పాపూర్‌లో ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి హాజరు



**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 19:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆదివారం నాడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. మొదట సిరిసిల్లలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకు చేరుకున్న కేటీఆర్.. అక్కడ స్థానిక నేతలతో సమావేశమయ్యారు. అనంతరం సిరిసిల్లలోని కే కన్వెన్షన్‌లో జరిగిన బీఆర్ఎస్ నేత కత్తెర వరుణ్ కుమార్ కూతురు వస్త్రాలంకరణ శుభ కార్యక్రమానికి హాజయ్యారు. చిన్నారిని ఆశీర్వదించారు. అక్కడే కత్తెర దేవదాస్ దంపతులను ఘనంగా సన్మానించారు.తెలంగాణ సమాచారంఅనంతరం ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌లోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు ఆలయ కమిటీ సభ్యులు, సర్పంచ్ దంపతులు ఘనంగా స్వాగతంగా పలికారు. కేటీఆర్‌తో సెల్ఫీలు దిగేందుకు యువత పోటీపడ్డారు. సీఎం సీఎం అంటూ నినాదాలు చేశారు.

## స్టాలిన్ చివరి అస్త్రం, 'చెన్నై సూపర్-6'




**తమిళనాడు:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నగారా మోగకముందే ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తన మార్క్ పాలిటిక్స్‌తో దూకుడు పెం చారు. ఆదివారం అన్నా అరివాలయంలో జరిగిన పార్టీ ముఖ్య నేతల సమావేశంలో "ద్రావిడన్ మోడల్ 2.0" కింద రూపొ ందించిన "చెన్నై సూపర్-6" ప్రత్యేక మేని ఫెస్టోను విడుదల చేశారు. కేవలం హా మీలకే పరిమితం కాకుండా, గడువులతో కూడిన అభివృద్ధి మ్యాప్‌ను సిద్ధం చేయడం ఈ మేనిఫెస్టో ప్రత్యేకత.ప్రజా సౌకర్యాల మెరుగుదల: మహిళా సంఘాల భాగస్వామ్యంతో గృహ వసతి ప్రాజెక్టుల ఆధునీకరణ.బలోపేతమైన రవాణా: చివరి మైలు వరకు నిరంతర కనెక్టివిటీ.గడువుతో కూడిన ప్రాజెక్టులు: నిర్ణీత కాలంలో మౌలిక వసతుల పూర్తి.శాస్త్రీయ వీధికుక్కల నిర్వహణ: మానవీయ కోణంలో యానిమల్ బర్త్ కంట్రోల్.ప్రపంచ సాంకేతిక కేంద్రం: ఐటీ , ఎమర్జింగ్ టెక్నాలజీలకు భారీ హబ్.గ్లోబల్ టాలెంట్ గేట్‌వే: యువతకు అంతర్జాతీయ స్థాయిలో నైపుణ్య శిక్షణ.
చెన్నైలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు స్టాలిన్ సర్కార్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నమ్ముకుంది. ఆధారిత ట్రాఫిక్ నిర్వహణ ద్వారా ప్రయాణ సమయాన్ని 25 శాతం తగ్గించడమే కాకుండా, మెట్రో , రైల్వే స్టేషన్ల నుంచి ఇళ్లకు చేరుకోవడానికి బస్సులను ప్రవేశపెట్టనున్నారు.

# కవితకు కొత్త జోష్..
## పార్టీ పెట్టకముందే క్యూ కడుతున్న నేతలు..



**హైదరాబాద్, ఏప్రిల్ 19:** కొత్త పార్టీ పెట్టకముందే కల్వకుంట్ల కవిత వద్దకు నేతలు చేరుకుంటున్నారు. తాజాగా మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు.. జాగృతిలో చేరారు. ఇక మరో మాజీ ఎమ్మెల్యే కవితతో భేటీ అయి చర్చించారు. మరోవైపు.. ఇప్పటికే పార్టీ ఏర్పాటు తేదీని ప్రకటించి.. ఆ దిశగా కీలక అడుగులు వేస్తున్న కవితకు ఇలా నేతలు పార్టీలో చేరడం సరికొత్త ఉత్సాహాన్నిస్తోంది. రాష్ట్ర సాధన కోసం పోరాడిన వారు ఇప్పుడు అభివృద్ధి కోసం ఏకతాటిపైకి రావాలని కవిత పిలుపునిచ్చారు.
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత .. తన కొత్త పార్టీ ఏర్పాటు ప్రక్రియలో తలమునకలై ఉన్నారు. ఈనెల 25వ తేదీన తన కొత్త పార్టీని ప్రారంభించనున్నట్లు ఇప్పటికే స్పష్టం చేసిన కవిత.. దానికి సంబంధించిన ఏర్పాట్లు చూసుక ంటున్నారు. ఇప్పటికే కాశీ, అయోధ్య పర్యటన పూర్తి చేసుకున్న కవిత.. కొత్త పార్టీ ప్రయత్నాలను మరింత ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలోనే తాను పెట్టనున్న పార్టీలోకి రావాలని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటం చేసిన ఉద్యమకారులు, మాజీ మావోయిస్టులు, యువత, మేధావులకు ఇప్పటికే కవిత విజ్ఞప్తి చేశారు.ఈ నేపథ్యంలోనే తాజాగా బోథ్ మాజీ ఎమ్మెల్యే.. కాంగ్రెస్ నేత రాథోడ్ బాపూరావు కవిత పార్టీలో చేరారు. ఆదివారం నాడు తన అనుచరులతో ఆహ్వానించారు.

## పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి.. కేటీఆర్



**హైదరాబాద్, ఏప్రిల్ 19:** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆకాంక్షించారు. గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పవన్.. శుక్రవారం అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సమయంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో వెంటనే ఆయనను హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించగా, వైద్యులు ఆయనకు శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ, పవన్ కళ్యాణ్ గారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని, ఆయన పూర్తి ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు

# చంద్రబాబు బర్త్ డే స్పెషల్..
## రూ.76 లక్షల విరాళం ఇచ్చిన భువనేశ్వరి

**అమరావతి :** ఏపీలో పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లు అన్నం పెట్టే అమ్మను తలపిస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి అన్నారు. ఏప్రిల్ 20, 2026 నాడు సీఎం చం ద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆమె అన్న క్యాంటీన్లకు రూ.76 లక్షల భారీ విరాళాన్ని ప్రకటించారు. ఈ విరాళంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 269 అన్న క్యాంటీన్లలో పేదలకు ఉచితంగా భోజనం అందించనున్నారు. ఈ మేరకు అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో అన్న క్యాంటీన్ సీఈవోకు ఆమె చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. లక్షల మంది పేదల కడుపు నింపే మహోన్నత కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం తిరిగి ప్రారంభించడం ఎంతో గొప్ప విష యమన్నారు. కేవలం రూ.5 లకే అత్యంత పరిశుభ్రమైన వాతా వరణంలో, గౌరవంగా



భోజనం అందించడం అభినందనీయమని కొనియాడారు. రోజువారీ కూలీలు, నిరుపేదలు ఈ పథకం ద్వారా ఎంతో లబ్ధి పొందుతున్నారని.. ఏ ఒక్కరూ ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కా ర్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు.
చంద్రబాబు పుట్టినరోజున పేదల కడుపు నింపే కార్యక్రమానికి విరాళం ఇవ్వడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కన్నా మించిన సంతృప్తి మరొకటి ఉండదని, తాను పలు సందర్భాల్లో అన్న వితరణలో పాల్గొన్నప్పుడు కలిగిన అనుభూతిని గుర్తుచేసుకున్నారు. తమ మనవడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా కూడా 12 ఏళ్లుగా ఏటా తిరుమల అన్నప్రసాదానికి రూ.44 లక్షలు విరాళంగా ఇస్తున్న విషయాన్ని ఆమె ప్రస్తావించారు. "ఈ ఏడాది మీ పుట్టినరోజుకు మేమిచ్చే బహుమానం ఇదే" అంటూ ఆమె చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మరోవైపు, తన పేరు మీద అన్న క్యాంటీన్లకు ఒక రోజు అన్నదానానికి భారీ విరాళం ఇచ్చిన అర్ధాంగి భువనేశ్వరిని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.

## కురవి ఏప్రిల్ 19(నమస్తే భారత్): మరోసారి మానవత్వం చాటుకున్న యస్ ఐ గండ్రాతి సతీష్

**- మృతదేహం తరలించేందుకు 5000/- ఆర్థిక సహాయం.**



**చత్తీస్గడ్** రాష్ట్రం,దంతేవాడ జిల్లా నుండి కూలి పని కోసం బలపాల గ్రామానికి వలస వచ్చిన హిడ్మా సోరి తండ్రి బుద్దు సోరి వయస్సు 46 సంవత్సరాలు చత్తిస్ గడ్ రాష్ట్రం అతను కూలి పని (మామిడి కాయలు కోయుటకు వచ్చి ) ప్రతి రోజు రాత్రి తేనే తాగే అలవాటు వున్నది, శనివారం రాత్రి 08 గంటల సమయంలో మృతుడు ప్రమాదవశాత్తు తేనే అనుకోని పక్కన డబ్బాలో వున్న పురుగు మందు తాగిన కొంత సమయం తరువాత కడుపు నొప్పితో ఇబ్బందిపడుతూ తనకి తనే తాగింది తేనే కాదు పురుగుల మందు అని గ్రహించి తనతో పాటు కూలి పనికి వచ్చిన తన బందువులకు ఈ విషయం తెలుపగా వారు మృతుడను మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు, మెరుగైన చికిత్స నిమిత్తం యం జీ యం తీసుకెళ్తుండగా ఆదివారం తెల్లవారు ఉదయం 1.30 గంటలకు మరణించినాడు. మృతుని అల్లుడు ముడమి దేవా పిర్యాదు మేరకు కురవి ఎస్ ఐ గండ్రాతి సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కూలికి వచ్చి మరణించిన మృతుని ఆర్థిక పరిస్థితి దృష్ట్యా మృతదేహాన్ని దంతేవాడా జిల్లా చత్తీస్గడ్ తరలించుటకు 5000 రూపాయిల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఎస్సై గండ్రాతి సతీష్ చేసిన సహాయానికి అక్కడ స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కురవి రెండొవ ాఅ జయకుమార్,ాష హరిబాబు,ాష రమేష్ పాల్గొన్నారు.

## హనుమాన్ దీక్షలో టి ఎస్ ఎఫ్ ఐ వీరబాబు

**బిజీ షెడ్యూల్ ని విడుదల చేసిన జిల్లా నాయకులు బానోత్ సాయి**



**నమస్తే భారత్ :-మరిపెడ**

టి ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ద బోయిన వీరబాబు తొర్రూరు మండల కేంద్రంలో హనుమాన్ దీక్ష తీసుకున్నారు అని టి ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు భానోత్ సాయి మాట్లాడుతూ ఈ దీక్ష మే 10 వరకు దీక్షలో ఉండనున్నారు మే 11న తొర్రూరు హనుమాన్ దేవస్థానం నుండి కొండగట్టుకు చేరుకుంటారు కొండగట్టు అంజన్న పుట్టినరోజు సందర్భంగా మే 12న కొండగట్టు అంజన్న సన్నిధిలో ఇరుముడి కార్యక్రమం ఉంటుంది అని టి ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు బానోతు సాయి మాట్లాడుతూ మే 13న మరిపెడకు చేరుకోనున్నారు మే 14న టిఎస్ ఎఫ్ ఐ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు ముఖ్య కార్యకర్తలతో 15వ తేదీన సమావేశం నిర్వహించనున్నారు మే 16 న ప్రభుత్వ పాఠశాలలో స్పెషల్ క్లాసులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించినటువంటి క్లాసులు ఎలా జరుగుతున్నాయి అనేటువంటి వాటి మీద విద్యార్థుల దగ్గరికి వెళ్లి నేరుగా మాట్లాడనున్నారు 17 నుండి ప్రతి మండలంలో విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు స్పెషల్ క్లాసుల్లో సమస్యలు ఉన్నాయా అని తెలుసుకోనున్నారు మే 18న బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు టి ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ నాయకులతో ఈ కార్యక్రమంలో మాలాధారణ ధరించిన స్వాములు జిఎంపిఎస్ మండల అధ్యక్షులు ఎద్దు అవిలయ్య టి ఎస్ ఎఫ్ ఐ తొర్రూర్ మండల నాయకులు ఏషాబోయిన అనిల్ జంపెల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు

## యువత అన్ని రంగాల్లో రాణించాలి

**కారుకొండ సడాలమ్మ జాతర వాలీబాల్ క్రీడలు నిర్వహించగా మొదటి బహుమతిగా గెలుపొందిన టీంకు 20000/- రూపాయలు అందించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య**



**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారర్**తేదీ: 19.04.2026 ఆదివారం తాడ్వాయి మండలం , భూపతిపూర్ గ్రామంలో శనివారం రోజున కారుకొండ సడలమ్మా జాతర సందర్భంగా ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో మూడు జిల్లాల వాలీబాల్ క్రీడలు నిర్వహించడం జరిగింది
మొదటి బహుమతి గెలుపొందిన జట్టు చిరుమల్ల టీమ్
కు 20000/- కుంజా సూర్య అందించారు రెండవ బహుమతి చింతకుంట టీమ్ కు 15000/- అందించిన జిల్లా కార్యదర్శి ఇర్ప సునీల్ దొర ,
ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్ , గంగారం సర్పంచ్ బడే రజిత- రాంబాబు , దామరావయి సర్పంచ్ వట్టం తిరుపతి , కాటాపూర్ మాజీ సర్పంచ్ ఎండీ ముజాఫర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తల్లడి లక్షమయ్య , తాటి లక్ష్మయ్య , ఎండీ ఖలీల్ , బచ్చల వెంకటేష్ , ఆలేటి జైపాల్ రెడ్డి , కల్తీ రమేష్ , సల్లూరి లక్షమయ్య , గడ్డం సత్యం , మల్లూరు ఆలయ కమిటి డైరెక్టర్ పల్నాటి సత్యం , ఆగబోయిన సంతోష్ , అరేం వెంకటేష్ , ఆదర్శ యూత్ తాటి నవీన్ , ఎట్టి నవీన్ , తదితరులు పాల్గొన్నారు

## "ప్లాస్టిక్ నిషేధిద్దాం -- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం"

**--- జిల్లా కలెక్టర్ డా. సత్య శారద"**
**ఆరోగ్యంతో పాటు అనుబంధాలు ముఖ్యం"**



**వరంగల్, ఏప్రిల్ 19 (నమస్తే భారత్) :**
వరంగల్ నగరంలోని ఓసిటీ కాలనీలో నిర్వహించిన "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమం ఏడవ విడతలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద పాల్గొని కాలనీవాసులను ఉద్దేశించి ప్రసంగించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల చరణ ప్రణాళికలో భాగంగా ఇప్పటివరకు శుభ్రత పరిశుభ్రత, వైద్య ఆరోగ్యం, ఆరైవ్
ఆలైవ్ పూర్తి చేసుకోవడం జరిగిందని,
ప్రజా పాలన కార్యక్రమాలలో స్వచ్ఛత, పరిసరాల శుభ్రత ముఖ్య భాగమని తెలిపారు.
ఓసిటీ కాలనీలో ఏడు విడతలుగా నిర్వహిస్తున్న ప్లాస్టిక్ నిర్మూలన, పచ్చదనంపై అవగాహన కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని కొనసాగించాలని కోరారు.
అరైవ్--అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.
పిల్లలను పాఠశాలకు పంపేటప్పుడు బస్సు డ్రైవర్ల లైసెన్స్, వారి ప్రవర్తన వంటి అంశాలను తల్లిదండ్రులు పరిశీలించాలని అన్నారు.బాలికల వివాహ వయస్సు, ఆరోగ్య పరిరక్షణపై కూడా అవగాహన కల్పించారు.
వ్యవసాయంలో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, టెర్రస్ గార్డెనింగ్ను ప్రోత్సహించాలని సూచించారు.
ఈ సందర్భంగా పచ్చదనం, ప్లాస్టిక్ నిర్మూలనపై ఓసిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేసి,కాలనీవాసులకు బట్ట సంచులను పంపిణీ చేశారు.
అసోసియేషన్ అధ్యక్షుడు జోగు చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఏడు విడతలుగా సుమారు 1500 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను కాలనీలో సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందజేసినట్లు తెలిపారు.
ఓసిటీని ఆదర్శ, ఆరోగ్యవంతమైన కాలనీగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు జోగు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి బొబ్బల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి బజ్జూరి వేణుగోపాల్, ఉద్యానవన శాఖ అధికారి లక్ష్మారెడ్డి, డిపిఆర్ఓ ప్రేమలత, శానిటరీ ఇన్స్పెక్టర్ భూమయ్య, మున్సిపల్ సిబ్బంది, కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ కాలువలో కరెంటు స్తంభం-ప్రమాద ఘంటికలు

**పగటిపూట వెలిగిన వీధి దీపాలపై కౌన్సిలర్ ఆగ్రహం**



**నమస్తే భారత్ :-మరిపెడ**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణంలోని సీతారాంపురం నాలుగో వార్డులో డ్రైనేజ్ కాలువ మధ్యలో ఏర్పాటు చేసిన కరెంటు స్తంభం స్థానికులకు తీవ్ర ఇబ్బందులకు దారి తీస్తోంది. పురాతనంగా మారిన ఈ స్తంభం గాలివానల సమయంలో ఎప్పుడు కూలిపోతుందోనన్న భయంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యను స్థానికులు మున్సిపల్ చైర్పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వార్డు కౌన్సిలర్ మెరుగు రాము వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. దీంతో ఆదివారం విద్యుత్ శాఖ లైన్స్పెక్టర్ యాకుబ్ అలీ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని స్తంభాన్ని పరిశీలించారు.ఇదే సమయంలో నాలుగో వార్డులో పగటిపూట కూడా వీధి దీపాలు వెలుగుతున్న అంశంపై కౌన్సిలర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పగలు లైట్లు ఎందుకు వెలుగుతున్నాయి. అంటూ విద్యుత్ అధికారులను ప్రశ్నించారు. దీనిపై స్పందించిన అధికారులు ఉదయం సమయాల్లో లైట్లు ఆపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజల భద్రత దృష్ట్యా డ్రైనేజ్ కాలువలో ఉన్న కరెంటు స్తంభాన్ని తక్షణమే తొలగించి, సరైన ప్రదేశంలో ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.ఈ పరిశీలనలో వార్డు కౌన్సిలర్ మెరుగు రాము, మైనార్టీ నాయకుడు యాకుబ్ పాషా, లైన్స్పెక్టర్ యాకుబ్ అలీ, విద్యుత్ శాఖ మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు.పాల్గొన్నారు.

## సతీష్ కుటుంబానికి రూ.20,000 ఆర్థిక సాయం



**నమస్తే భారత్ కురవి ఏప్రిల్ 19 :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బానోత్ సతీష్ (తండ్రి బిక్కు) వడదెబ్బకు గురై మృతి చెందడంతో కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో పడింది. ఈ కష్టసమయంలో గ్రామంలోని "హెల్పింగ్ హ్యాండ్స్" సేవా బృందం ముందుకు వచ్చి మానవతా విలువలను చాటుకుంది. హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో సతీష్ కుటుంబానికి రూ.20,000లను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, ఏప్రిల్ 11 రాత్రి సుమారు 11 గంటల సమయంలో ఈ ఘటన జరిగిందని తెలిపారు. ప్రతిరోజూ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న సతీష్, ఆ రోజు కూడా సాధారణంగానే పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి చేరుకున్నాడు. అయితే రాత్రి అకస్మాత్తుగా అస్వస్థతకు గురై వాంతులు, విరోచనాలతో బాధపడుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందాడని వివరించారు. సతీష్కు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబం పూర్తిగా అతని ఆదాయంపై ఆధారపడి ఉండటంతో, అతని మరణం వారి జీవనాధారాన్ని కుదిపేసింది. ఈ నేపథ్యంలో హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులు స్పందించి వెంటనే సహాయం అందించడం గ్రామ ప్రజల ప్రశంసలను అందుకుంది. గత 7 సంవత్సరాలుగా ఈ హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ వస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక సహాయం అందించడం, పేద కుటుంబాల్లో మరణాలు సంభవించినప్పుడు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన దాఖలాలు ఉన్నాయి. "ఇప్పుడే కాదు, భవిష్యత్తులో కూడా ఎవరికైనా కష్టం వస్తే ముందుండి సహాయం అందిస్తాం" అని గ్రూప్ సభ్యులు స్పష్టం చేశారు. బంచరాయితండలోని నిరుపేద కుటుంబాలకు ఎలాంటి సమస్య వచ్చినా అండగా నిలబడటం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగడం సమాజంలో సహానుభూతి, పరస్పర సహకార భావనలను మరింత బలపరుస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## తాడ్వాయి మండలం నార్లపూర్ గ్రామం

**పేదోడి సొంతింటి కల నిజం చేసిన ప్రజా ప్రభుత్వం**
**ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశానికి ముఖ్య అతిధులుగా హాజరైన**
**రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**ఇంటి యజమానులకు చీరె సారే , బట్టలు పంపిణీ చేసిన**
**మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీతక్క**
**అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తాం**





**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్** తేదీ: 19.04.2026 ఆదివారం తాడ్వాయి మండలం నార్లపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని నూతనంగా నిర్మించిన ఆవుల లక్ష్మీ - రాజు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దనసరి అనసూయ సీతక్క స్థానిక సర్పంచ్ తోలెం కృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి రిబ్బన్ కట్ చేసి
ప్రారంభించారుఈ కార్యక్రమంలో కలెక్టర్ టిఎస్ దివాకర , జిల్లా ఎస్పీ రాం నాథ్ కేకన్ , డిఎఫ్వో , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ , తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అరెమ్ లచ్చు పటేల్ , జిల్లా కార్యదర్శి ఇర్ప సునీల్ , సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి జాలపు అనంత రెడ్డి , మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర రావు , మాజీ సర్పంచ్ లు బెజ్జూరి శ్రీనివాస్ , ఊకె సారయ్య , జిల్లా నాయకులు తాండాల శ్రీను , కృష్ణ ప్రసాద్ , ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరీల వెంకన్న , బీసీ సెల్ మండల అధ్యక్షులు యాషాడపు మల్లయ్య , మండల నాయకులు అనుమాండ్ల రాజీ రెడ్డి , గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్ , కుక్కల ఉప్పలయ్య , మడకం శోభన్ , కల్వల సమ్మయ్య , ఆకుల సమ్మయ్య , ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు పురుషోత్తం నారాయణ , థామస్ రెడ్డి , ఆలకుంట కృష్ణ , ఎండీ ఆదిల్ , రీజ్వాన్ ,శ్రావణ్ , గండికోట నారాయణ , సోషల్ మీడియా టీం , తదితర నాయకులు పాల్గొన్నారు

సోమవారం, ఏప్రిల్ 20, 2026

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



## కేసీఆర్ సభ అంటే.. రేవంత్‌కు వెన్నులో వణుకు పుడుతుంది: ఎర్రోళ్ల శ్రీనివాస్



హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బాధ్యత కన్నా.. బీఆర్ఎస్ అంటేనే భయం ఎక్కువగా ఉందని మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. అందుకేనేమో సిద్దిపేట వచ్చే ముందు భయంతో రైతు భరోసా ప్రకటించారని.. రేపు జరగబోయే జగిత్యాల సభ ముందు రెండో విడత రైతు భరోసా ప్రకటించారని తెలిపారు.తెలంగాణ సమాచా రంఇది రైతు భరోసా ప్రభుత్వం కాదని.. తెలంగాణ ప్రజలకు ఏ భరోసా, ఏ నమ్మకాన్ని ఇవ్వని ప్రభుత్వమని ఎర్రోళ్ల శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల ప్రేమ లేదని.. రాష్ట్ర ప్రజల పట్ల బాధ్యత లేదని విమర్శించారు. కానీ బీఆర్ఎస్ అంటే భయం.. కేసీఆర్ సభలు పెడితే వెన్నులో వణుకు ఉందన్నారు. ఇది బాధ్యతతో నడుపుతున్న ప్రభుత్వం కాదని.. బీఆర్ఎస్ పార్టీపై భయంతో నడుస్తున్న ప్రభు త్వమని విమర్శించారు. బాధ్యత లేని ప్రభు త్వానికి ప్రజలే స్పష్టంచేశారు.

# టికెట్ అక్కర్లేదు.. అందరికీ ఫ్రీ జర్నీ

హైదరాబాద్ :సిటీలో ప్రయాణమంటేనే ట్రాఫిక్ జాంలు, గంటల తరబడి నిరీక్షణ.. వీటన్నింటికీ ముగింపు పలికేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహి ళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన సర్కార్, ఇప్పుడు ఎంఎంటీఎస్ రైళ్లలో మహి ళలు, పురుషులు సహా అందరికీ ఉచిత ప్రయా ణాన్ని అందించాలని నిర్ణయించింది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కానుకగా జూన్ 2 నుంచి ఈ సరికొత్త పథకాన్ని పట్టాలెక్కించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.ప్రస్తుతం ఎంఎంటీఎస్ ద్వారా దక్షిణ మధ్య రైల్వేకు ఏడాదికి సుమారు రూ. 10 కోట్ల ఆదాయం



వస్తోంది. ఉచిత ప్రయాణ పథకం వల్ల రైల్వే నష్టపోకుండా ఉండేందుకు, ప్రయాణికుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రస్తుతం వస్తున్న ఆదాయాన్ని తామే చెల్లిస్తా మని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి వెళ్లిన ప్రతిపా దనలకు దక్షిణ మధ్య రైల్వే కూడా సాను కూలంగా స్పందించింది. త్వరలోనే దీనిపై ఒక అధికారిక ఒప్పందం (వీశీఖ) కుదిరే అవకాశం ఉంది.ఆదరణ పెంచడమే లక్ష్యం. .ఒకప్పుడు నిత్యం లక్షకు పైగా ప్రయా ణికులతో కళకళలాడిన ఎంఎంటీఎస్, ప్రస్తు తం సరైన సమయపాలన లేక వెలవెల బోతోంది. ప్రస్తుతం కేవలం 40 వేల మంది లోపే ప్రయాణిస్తున్నట్లు అంచనా. ఈ నేపథ్య ంలో, ఉచిత ప్రయాణంతో పాటు మరిన్ని సం స్కరణలను ప్రభుత్వం సూచి ంచింది: ట్రిప్పుల పెంపు: రద్దీ సమయాల్లో రైళ్ల సంఖ్యను పెంచాలి.సమయపాలన: రైళ్లు నిర్ణీత సమయానికి నడిచేలా చర్యలు తీసుకోవాలి. కనెక్టివిటీ: రైల్వే స్టేషన్ల నుంచి ఇళ్లకు వెళ్లేందుకు వీలుగా ఆర్టీసీ షటిల్ బస్సులను నడపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం స్టేషన్ ప్రాంగణాల్లో బస్సులకు స్థలం కేటాయించాలని రైల్వేను కోరింది.కీలక మలుపులో వీమీూ-2..ఉచిత ప్రయాణ ప్రతిపాదన బాగున్నప్పటికీ, ఎంఎంటీఎస్ రెండో దశకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 491.45 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని రైల్వే శాఖ గుర్తు చేసింది. ఈ బకాయిల చెల్లింపుతో పాటు ఉచిత ప్రయాణ పథకం అమలుపై స్పష్టత వస్తే, భాగ్యనగర ప్రజారవాణాలో కానుంది. యోచిస్తోంది.

# భవన నిర్మాణ రంగ కార్మికులకు గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి వివేక్..

సిద్దిపేట జిల్లా: భవన నిర్మాణ రంగం సహా అన్ని రంగాల కార్మికులను ఆదుకునేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఈ మేరకు తగిన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్లు ఇచ్చేందుకు త్వరలోనే చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.
సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాబోయే రోజుల్లో ప్రతి జిల్లాకు భవన నిర్మాణ కార్మికుల సంఘ భవనాన్ని నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. త్వరలోనే లేబర్ బోర్డు ఏర్పాటు చేసి అన్ని రంగాల కార్మికులకు లేబర్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, ప్రమాద బీమా అందేలా కార్యాచరణ సిద్ధం చేస్తామని వివేక్ భరోసా కల్పించారు.సింగరేణి కార్మికుల సంక్షేమానికి తన తండ్రి కాకా వెంకటస్వామి కృషి చేశారని మంత్రి వివేక్ చెప్పుకొచ్చారు. అప్పటి ప్రధాని పీవీ నరసింహారావుతో కొట్లాడి మరీ సింగరేణి




భూముల రక్షణ, కార్మికుల పెన్షన్లకు ఎంతో చేశారని పేర్కొన్నారు. కాకా వెంకటస్వామి మార్గంలోనే కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలనేది తన తపనంటూ చెప్పుకొచ్చారు మంత్రి. కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్మికులకు ప్రమాద బీమా రూ.10 లక్షలకు పెంచామని.. గిగ్ వర్కర్స్ భద్రత కోసం చట్టాన్నీ అసెంబ్లీలో ప్రవేశపెట్టామని అన్నారు.హమాలీల సంక్షేమానికి ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు వివేక్. సిద్దిపేటలో జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం భవనానికి స్థల కేటాయింపుతోపాటు దాని నిర్మాణానికీ మాట ఇస్తున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు.

## సెలవులు ప్రారంభమైన తొలిరోజే ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి



మేడ్చల్ : మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటు చేసుకుంది. వేసవి సెలవులు వచ్చిన తొలిరోజే ఇద్దరి విద్యార్థులు ఈతకు వెళ్లి మృత్యువాత పడ్డారు .డబిల్‌పూర్‌కు చెందిన ఆరుగురు విద్యార్థులు ఆదివారం మధ్యాహ్నం సరదాగా ఈత కొట్టేందుకు గ్రామ పరిధిలోని ఇస్కాన్ టెంపుల్ సమీపంలో ఉన్న గుంతలో ఉన్న నీటిలో ఈత కొట్టేందుకు దిగారు.
నలుగురిలో ఇద్దరు లోతులోకి వెళ్లి నీట మునిగి మృతి చెందారు. మృతి చెందిన వారిలో 9వ తరగతి చదువుతున్న ఉమన్(14), ఏడవ తరగతి చదువుతున్న ఇర్ఫాన్(12)గా గుర్తిం చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను బయటకు తీయించారు.

## తొర్రూర్ రంగనాథ ఆలయంలో మళ్లీ చోరీ.. మూడోసారి కూడా హుండీలు ఎత్తుకెళ్లిన దుండగులు



రంగారెడ్డి జిల్లా : హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగలు మరోసారి రెచ్చిపోయారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సొంత గ్రామమైన తొర్రూర్‌లో ఉన్న ప్రసిద్ధ రంగనాథ స్వామి ఆలయంలో హుండీని ఎత్తుకెళ్లారు.
అర్ధరాత్రి సమయంలో ఆలయానికి చేరుకున్న గుర్తుతెలియని దుండగులు, దేవాలయ ప్రధాన ద్వారం తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. గర్భాలయం వద్ద ఉన్న రెండు హుండీలను ఎత్తుకెళ్లారు. ఉదయం ఆలయానికి వచ్చిన అర్చకులు.. తలుపులు విరగొట్టి ఉండటం చూసి స్థానికులు, పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఆలయానికి చేరుకన్నారు. క్లూస్ టీమ్ సాయంతో ఆధారా లుసేకరించారు. ఆలయ కమిటీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఆలయ ంలోని, పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీని క్షుణ్ణ ంగా పరిశీలిస్తున్నారు.ఈ ఆలయంలో దొంగతనం జరగడం ఇది మూడోసారి కావడం గమనార్హం. వరుస చోరీలపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పోలీసుల నిర్లక్ష్యం వల్లే దుండగులు పదే పదే రంగనాథ ఆల యాన్ని టార్గెట్ చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు.
ఇప్ప టికైనా పటిష్టమైన బందోబస్తు నిర్వహి ంచాలని సూచిస్తున్నారు.

## మేడారంలో జరిగిన ప్రమాదంలో గాయపడి కాలు కోల్పోయిన మేడారం సమ్మక్క పూజారి రాణా రమేష్ కుమారుడి కుటుంబాన్ని ఆదుకున్న ప్రభుత్వం

**ములుగు జిల్లా కలెక్టర్ కార్యలయంలో తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క పూజారి రాణా రమేష్ భార్యకు దేవాదాయ శాఖలో ఉద్యోగం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంత్రి సీతక్క చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాన్ని వారి కుటుంబానికి అందించారు**





ములుగు జిలా(ప్రతినిధి)నమస్తే భారత్
కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చి మంత్రి సీతక్క ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, కిసాన్ కాంగ్రెస్



పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పల్లె జైపాల్ రెడ్డి,మేడారం పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మహిళా రిజర్వేషన్ బిల్లు.. కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య మాటల తూటాలు..

హనుమకొండ: లోక్ సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య మాటల యుద్ధం కొనసా గుతోంది. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకుని వారికి ద్రోహం చేశారంటూ ఎన్డీయే నేతలు ఘాటుగా విమర్శిస్తున్నారు. డీలిమిటేషన్ బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంట్ సీట్ల పంపిణీలో అన్యాయం చేయాలని చూశారని ఇండి కూటమి నేతలు మండిపడుతున్నారు. మహిళా బిల్లును డీలిమిటేషన్‌కు ముడిపెట్టడంపైనా ఆగ్రహిస్తున్నారు. దీనిపై తెలంగాణలో నిరసనలు, ఆందోళనలతో ఈ వ్యవహారం రసవత్తరంగా మారింది.మహిళా రిజర్వేషన్లపై తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎంపీ కడియం కావ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు నాగరాజు, రాజేందర్ రెడ్డి తాజాగా స్పందించారు. ఈ అంశంపై బీజేపీ తీరును ఎండగడుతూ విమర్శలు గుప్పించారు. రాజ్యాంగానికి కమలం పార్టీ తూట్లు పొడుస్తోందని ఎంపీ కడియం కావ్య మండిపడ్డారు. ఆ పార్టీ నాయకులు ఆడవారిపై ప్రేమ ఉన్నట్లు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆగ్రహించారు. మహిళల పక్షపాతి కాంగ్రెస్ మాత్రమేనని, బీజేపీకి ఓటు అడిగే కనీస హక్కు లేదన్నారు.
మహిళా రిజర్వేషన్ బిల్లును ముందు పెట్టి కాంగ్రెస్ పార్టీని బద్నాం చేసే కుట్ర చేశారని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వర్ణ ధ్వజమెత్తారు. ఆడవారిపై అఘా యిత్యాలను అరికట్టడంలో ఆ పార్టీ పూర్తిగా విఫలమైందని అన్నారు. దేశ సమగ్రత దెబ్బ తీయటం కోసం బీజేపీ ప్రయత్నిస్తోందని మేయర్ గుండు సుధారాణి ఆరోపించారు. మహిళా రిజర్వేషన్‌కు కాంగ్రెస్ వ్యతిరేకమంటూ




దుష్ప్రచారం చేయటం సరికాదని హెచ్చరించారు. థర్డ్ క్లాస్ పార్టీ టికెట్లు, దొంగల ముఠాకు కేరాఫ్ బీజేపీ అంటూ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులెన్నో చెప్పాలని బీజేపీ నేతలను డిమాండ్ చేశారు. ఓట్ల కోసం ప్రధాని మోదీ దొంగ నాటకాలు ఆడుతున్నారంటూ ఆయన విమర్శలు గుప్పించారు.మహిళా రిజర్వేషన్ బిల్లు పేరుతో దక్షిణాది రాష్ట్రాలపై కుట్ర చేశారని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. వారి కుట్రలను ఇండి కూటమి తిప్పికొట్టిందని సంతోషం వ్యక్తం చేశారు. దక్షిణాదికి, చిన్న రాష్ట్రాలకు అన్యాయం చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. కాగా, ఈనెల 17న 131వ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్ సభలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2/3 వంతు మెజారిటీ లేకపోవడంతో అది వీగిపోయింది. దీంతో డీలిమిటేషన్,
కేంద్ర పాలిత ప్రాంతాల
బిల్లులను కేంద్రం వెనక్కి తీసుకుంది.

## జీవన్ రెడ్డి బాటలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ నేతలు..మరో 25 మంది బీఆర్ఎస్‌లోకి



హైదరాబాద్ : బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. కాంగ్రెస పాలనపై విసుగు చెందిన ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నా రు. తాజాగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంప ట్నం మండలం తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా గ్రామాలకు చెందిన 25 మంది కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్లగులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గౌరవం లభిస్తుందన్నారు.

## జగిత్యాలలో కేసీఆర్ సభ ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి తలసాని



జగిత్యాల : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం జగిత్యాల జరుగనున్న బహిరంగ సభ ఏర్పాట్లను మాజీ మంత్రి , బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ , ఎమ్మెల్సీ రమణ ( మీజ ఆదివారం పరిశీ లించారు. తెలంగాణ సమాచారంపట్టణంలోని స్వామి వివేకానంద స్టేడియంలో బహిరంగ సభ నిర్వహణకు జరుగుతున్న ఏర్పాట్లు, జన సమీకరణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ లో చేరనున్న నేపథ్యంలో వారి నివాసానికి కలిశారు.

# తెలంగాణలో 5 రోజులపాటు వర్షాలు.. పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్..

హైదరాబాద్, ఏప్రిల్ 19: తెలంగాణ రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. అటు భానుడి భగభగలు, ఇటు అకాల వర్షాలతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రానున్న ఐదు రోజుల పాటు రాష్ట్ర ంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరు పులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.ప్రస్తుత పరిస్థితుల ప్రకారం.. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత అధికంగా ఉంటోంది. అయితే సాయంత్రం అయ్యేసరికి వాతావరణం పూర్తిగా చల్లబడి,



ఒక్కసారిగా ఈదురుగాలులు, వడగళ్ల వానలు ముంచెత్తుతున్నాయి. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే గాలులు జన జీవనాన్ని అస్తవ్యస్తం చేసే అవకాశం ఉంది. జిల్లాల వారీగా హెచ్చరికలు:1. ఆరెంజ్ అలెర్ట్ (వడగళ్ల వానలు):ఈరోజు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉండటంతో అధికారులు 'ఆరెంజ్ అలెర్ట్' జారీ చేశారు.2. ఎల్లో అలెర్ట్ (ఈదురుగాలులు):కొమురంభీం ఆసిఫాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సిద్ధిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు 'ఎల్లో అలెర్ట్' జారీ చేశారు.
మరోవైపు ఎండల తీవ్రత..వర్ష సూచన ఉన్నప్పటికీ, పగటిపూట ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, జోగులాంబ గద్వాల్, కామారెడ్డి, కరీంనగర్, కొమరం భీమ్, మహబూబ్ నగర్, మంచిర్యాల, మెదక్, నాగర్ కర్నూల్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, వికారాబాద్, వనపర్తి జిల్లాల్లో అధిక ఎండలు ఉండే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎండ తీవ్రత దృష్ట్యా కూడా ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు.

# ఎస్సీ, ఎస్టీలకు వందశాతం సబ్సిడీతో సోలార్ ప్యానెల్స్: మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి




**నంద్యాల, ఏప్రిల్ 19 :** ప్రజల జీవితాల్లో గొప్ప మార్పు తీసుకురాగలిగే పీఎం సూర్య ఘర్ పథకం ప్రారంభించటం చాలా ఆనందంగా ఉందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా కోటి గృహాలకు ఉచిత విద్యుత్ అందించాలనే మహత్తర లక్ష్యంతో ఈ పథకం అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు వంద శాతం సబ్సిడీతో ఉచితంగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ఈరోజు (ఆదివారం) బనగానపల్లె పంచమపేటలో ప్రధానమంత్రి సూర్యఘర్ ఉత్సవ్‌ను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఎస్సీ, ఎస్టీలకు వందశాతం సబ్సిడీతో సోలార్ ప్యానల్స్ అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇతర వర్గాలకు 40శాతం వరకు సబ్సిడీ లభిస్తుందని పేర్కొన్నారు. బనగానపల్లె నియోజకవర్గంలో 4606 మంది, బనగానపల్లె మండలంలో 2910 మంది ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నారని వివరించారు. పంచమపేటలో 331 మంది లబ్ధిదారులకు ఈ పథకాన్ని అందిస్తున్నామని వెల్లడించారు. ఈ పథకం ద్వారా నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందవచ్చని తెలిపారు. మధ్యతరగతి కుటుంబాలపై విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించవచ్చని అన్నారు. అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్ ప్రభుత్వానికి అమ్ముకునే వెసులుబాటు ఉంటుందని వివరించారు. ఈ పథకం కేవలం ఉచితంగా విద్యుత్‌ను అందించడం మాత్రమే కాదని... దేశాన్ని పునరుత్పాదక పేర్కొన్నారు.

## పల్నాడు జిల్లాలో దారుణం.. ఆరేళ్ల కుమారుడికి గడ్డి మందు తాగించిన తండ్రి..



**అమరావతి, ఏప్రిల్ 19:** పల్నాడు జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. కుటుంబకలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి ఘాతుకానికి పాల్పడ్డాడు. కన్న కొడుకుకు గడ్డి మందు తాపాడు. ఆపై తను కూడా గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. భార్యకాపురానికి రావటం లేదన్న బాధతో ఆ వ్యక్తి ఈ దారుణమైన నిర్ణయం తీసుకున్నాడు. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. బొల్లాపల్లి మండలం గంగుపల్లి తాండాకు చెందిన చిన్నా అనే వ్యక్తికి అదే ప్రాంతానికి చెందిన బుజ్జి అనే మహిళతో 7 ఏళ్ల క్రితం పెళ్లయింది. ఈ దంపతులకు 6 ఏళ్ల కుమారుడు ఉన్నాడు. గత కొంతకాలం నుంచి భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. మనస్పర్థల నేపథ్యంలో బుజ్జి పుట్టింటికి వెళ్లిపోయింది. చిన్నా ఎంత బ్రతిమలాడినా ఆమె మాత్రం కాపురానికి రాలేదు. దీంతో మనస్తాపం చెందిన అతడు దారుణానికి ఒడిగట్టాడు. కూల్ డ్రింక్‌లో గడ్డి మందు కలిపి కుమారుడికి ఇచ్చాడు. తర్వాత తను కూడా పురుగుల మందు కలిపిన కూల్ డ్రింక్ తాగి ఆత్మహత్యకు యత్నించాడు.

## అమరావతి నిర్మాణంపై స్పందించిన విజయసాయి రెడ్డి.. రాజధాని నిర్మాణంపై పలు సూచనలు



**అమరావతి :** ఏపీ రాజధానిపై మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి మరోసారి స్పందించారు. అమరావతి నిర్మాణానికి పలు సూచనలు చేస్తూనే వైసీపీ ప్రతిపాదించిన మావిగన్ నమూనాపై విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో ఢిల్లీ నిర్మాణం తీరును ఆయన గుర్తు చేశారు. లక్షల కోట్ల అంచనాలతో అమరావతి ప్రణాళిక ఉందన్నారు. అప్పులపై ఆధారపడి క్యాపి టల్ సిటీని నిర్మించడం సరిద న్నారు. రాజధాని రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రాజధానిని ఏకీకృత, దశల వారీగా నిర్మించాలని సూచించారు.

# కేసుల భయంతో బానిసలా బతుకాలా సోదరుడు జగన్‌పై వైఎస్ షర్మిల విమర్శలు



**అమరావతి :** దత్తపుత్రుడు జగన్ తెర తొలగిందని, బీజేపీతో పెట్టుకున్న అక్రమ పొత్తు తేటతెల్లమైందని ఆయన సోదరి, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. విపక్షం ముసుగులో ఉన్న వైఎస్సార్సీపీ సైతం ఆర్ఎస్ఎస్ పక్షమేనని నిజ నిర్ధారణ జరిగిందని అన్నారు. బిల్లులను అడ్డుకున్న ప్రతిపక్ష పార్టీలు ఏం సాధించాయి..? అని వైసీపీ అధినేత జగన్ ప్రశ్నించడంపై ఆమె స్పందించారు. టీడీపీ, జనసేనలను మించి మోదీని ఇంతలా మోయాలా..? మన దేశ రాజ్యాంగ పరిరక్షణ కంటే బీజేపీ భజనే ముఖ్యమా..? అని ప్రశ్నించారు. అక్రమ డీ లిమిటేషన్ బిల్లుపై ఎన్డీఏ పక్షాన నిలబడ్డందుకు జగన్ సిగ్గుపడాలని షర్మిల అన్నారు. ఐదేళ్ల పాలనలో చేసిన అవినీతి కోసం ఇంతలా బీజేపీతో అంటకాగాలా..? కేసుల నుంచి రక్షణ కోసం బానిసగా బ్రతకాలా..? బీజేపీ బిల్లులకు గొర్రెలా, గుడ్డిగా తలాడించాలా..? మోదీ మెప్పు కోసం సొంత కాకిలెక్కలు అల్లాలా..? అని నిలదీశారు. ఇదేనా తమరు చెప్పే వైఎస్ఆర్ ఆశయాలు, వారసత్వం..? అని ప్రశ్నించారు. మహానేత సిద్ధాంతాలను మంటగలిపినందుకు, విలువలకు తూట్లు పొడిచినందుకు ఆత్మవిమర్శ చేసుకోవాలి అన్నారు. రాజ్యాంగానికి విఘాతం కలిగించే అక్రమ బిల్లులకు విపక్షాలు అడ్డుపడి విజయం సాధిస్తే... ఏం సాధించారని ప్రశ్నించడం హాస్యాస్పదమని, కోట్లాది మంది రాష్ట్ర ప్రజల గుండెలు గాయపరచడమే మీ గొప్పతనమా అని నిలదీశారు.

## బంగాళాఖాతంపై ద్రోణి- ఏపీలో ఈ జిల్లాల్లో వర్షాలు



**అమరావతి :** ఏపీలో రోజురోజుకూ ఎండ తీవ్రత అధికమౌతోంది. ఉక్కపోత జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. నడి వేసవి రాకముందే రోళ్లు పగిలేలా ఎండలు కాస్తోన్నాయి. ప్రజలు రోడ్ల మీదికి రావాలంటే హడలిపోయే పరిస్థితి నెలకొంది. ఇది ఇప్పట్లో ఆగేలా కనిపించట్లేదు. ముమ్ముందు ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశాలు లేకపోలేదు. ఉపరితల ఆవర్తనం వల్ల మొన్నటివరకు వర్షాలు పడ్డాయి గానీ ఇప్పుడు పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. ఇప్పటికే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రత దిమ్మతిరిగేలా చేస్తోంది. రికార్డుస్థాయిలో టెంపరేచర్ నమోదవుతోంది. 40 డిగ్రీలకు పైగా ఎండ కాయడం సాధారణమైపోయింది. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు దాదాపు అన్ని ప్రాంతాల్లో కూడా ఇదే స్థాయిలో ఉష్ణోగ్రత నమోదవుతోంది. ఈ ఎండలకు వడగాల్పులు తోడవుతున్నాయి. వేడి గాలులు మరింతగా జనాన్ని ఇబ్బందులకు గురి చేస్తోన్నాయి. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో వేడిగాలులు, ఉష్ణోగ్రత పంజా విసురుతున్నాయి. ఈ పరిస్థితుల మధ్య ఉత్తరాంధ్ర జిల్లాలకు తీపిక బురు అందింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో నేడు, రేపు కొన్ని చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. ద్రోణి ప్రభావంతో పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.

# లోకేష్ కు విజయమ్మ- జగన్ కు పవన్ ఆప్తులైన వేళ..!



**అమరావతి :** ఏపీ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి సతీమణి, వైఎస్ జగన్, వైఎస్ షర్మిల తల్లి వైఎస్ విజయమ్మ పుట్టినరోజు ఇవాళ. ఈ సందర్భంగా ఆమెకు పలువురు హితులు, సన్నిహితులు శుభాకాంక్షలు చెప్తున్నారు. ఇదే క్రమంలో ఆమె పిల్లలు వైఎస్ జగన్ వైఎస్ షర్మిల కూడా పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్తారని అంతా ఆశిస్తారు. కానీ కూతురు వైఎస్ షర్మిల మాత్రమే విజయమ్మకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్ జగన్ మాత్రం మౌనంగా ఉండిపోయారు.

ప్రపంచంలోనే అత్యంత అద్భుతమైన అమ్మకు 70వ పుట్టినరోజు శుభాకాంక్షలు! అంటూ వైఎస్ షర్మిల ఇవాళ తాను విజయమ్మతో ఉన్న ఫొటోను షేర్ చేస్తూ విషెస్ తెలిపారు. "నాకు నడవడం నేర్పించడం నుండి జీవితంలోని ప్రతి అడుగులో నన్ను ప్రోత్సహించడం వరకు, నువ్వే నా ఆధారం, నా మార్గదర్శి, నా బలం. నీ ప్రేమకు, జ్ఞానానికి, అంతులేని త్యాగాలకు ధన్యవాదాలు. ఈ కొత్త దశాబ్దం నీకు శాంతిని, ఆరోగ్యాన్ని, నీకు అవసరమైనంత ఆనందాన్ని తీసుకురావాలని కోరుకుంటున్నాను. ఈ రోజు, ప్రతి రోజూ నిన్ను వేడుక చేసుకుంటున్నాను. మాటల్లో చెప్పలేనంతగా నిన్ను ప్రేమిస్తున్నాను! దేవుడు నిన్ను దీవించుగాక అమ్మా!!" అని షర్మిల తెలిపారు.

మరోవైపు జగన్ శుభాకాంక్షలు చెప్పకపోయినా, ఆయన రాజకీయ ప్రత్యర్థి, మంత్రి నారా లోకేష్ విజయమ్మకు విషెస్ చెప్పారు. శ్రీమతి వై. ఎస్. విజయమ్మ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఈ శుభ సందర్భంలో ఆమె మంచి ఆరోగ్యం, ఆనందంతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాము అంటూ లోకేష్ ట్వీట్ లో పేర్కొన్నారు. అటు విజయమ్మ బర్త్ డేకు కనీసం ట్వీట్ లోనూ శుభాకాంక్షలు చెప్పని వైఎస్ జగన్ మాత్రం .. నిన్న సర్జరీ చేయించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ట్వీట్ చేశారు. దీంతో ఇప్పుడు లోకేష్ విజయమ్మకు పెట్టిన ట్వీట్, జగన్ పవన్ కు పెట్టిన ట్వీట్ తో పోలుస్తూ రాజకీయ పార్టీల కార్యకర్తలు వైరల్ చేస్తున్నారు.

# అమెరికా గడ్డపై రోజా కూతురు హిస్టరీ అత్యున్నత అవార్డ్



**అమరావతి :** మాజీ మంత్రి, నటి రోజా కుమార్తె అన్షుమాలిక తల్లికి మించిన తనయ అనిపించుకున్నారు. అమెరికాలోని ప్రముఖ ఇండియానా యూనివర్సిటీ చరిత్రలో అన్షు తన పేరును సువర్ణాక్షరాలతో లిఖించింది. యూనివర్సిటీలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన "హెర్మన్ బి వెల్స్ డిస్టింగ్విష్డ్ సీనియర్ అవార్డు (2026)"ను ఆమె కైవసం చేసుకుంది. ఈ అద్భుతమైన వార్తను మాజీ మంత్రి రోజా సోషల్ మీడియా వేదికగా పంచుకుంటూ, తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

అన్షుమాలిక ఇండియానా యూనివర్సిటీలోని లడ్డీ స్కూల్ ఆఫ్ ఇన్ఫర్మాటిక్స్, కంప్యూటింగ్ అండ్ ఇంజినీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్ మేజర్‌గా చదువుతోంది. కేవలం చదువులోనే కాకుండా మ్యూజిక్ ప్రొడక్షన్, డేటా సైన్స్‌లో మైనర్ చదువుతూ తన బహుముఖ ప్రజ్ఞను చాటుతోంది. లీడర్‌షిప్ అవార్డు: 2025లో "మౌరీన్ బిగ్గర్స్ లీడర్‌షిప్ అవార్డ్ ఫర్ ఈక్విటీ అండ్ టెక్నాలజీ ఎక్సలెన్స్" అందుకుంది. అకాడెమిక్ ఎక్సలెన్స్: 2024–2025 సంవత్సరానికి "లడ్డీ అకాడెమిక్ ఎక్సలెన్స్ అవార్డు" కూడా పొందింది. ప్రతిష్టాత్మక స్కాలర్: "ఫౌండర్స్ స్కాలర్"గా గుర్తింపు పొం ది, ఎన్నో ప్రతిష్టాత్మక హానర్స్ సొసైటీల కు అధ్యక్షురాలిగా, కీలక బాధ్యతల్లో సేవలందించింది. ప్రపంచ వేదికపై సేవా దృక్పథం.. అన్షు కేవలం ల్యాబ్‌లకే పరిమితం కాలేదు. గ్లోబల్ ఎంట్రప్రెన్యూర్ అవార్డ్ (2024), గ్లోబల్ ఇంపాక్ట్ అడ్వకేట్ అవార్డ్ (2025) వంటి అంతర్జాతీయ గౌరవాలు ఆమెను వరించాయి. డొమినికన్ రిపబ్లిక్ మరియు పోర్చుగల్ దేశాలలో అంతర్జాతీయ సేవా కార్యక్రమాలకు సైట్ లీడర్‌గా నాయకత్వం వహించింది. ప్రస్తుతం ఐయూ కంప్యూటర్ విజన్ ల్యాబ్‌లో ప్రొఫెసర్ డేవిడ్ క్రాండల్ పర్యవేక్షణలో రీసెర్చ్ చేస్తోంది. సామాజిక బాధ్యతలోనూ అన్షు ముందే ఉంది. అనే లాభాపేక్షలేని గ్లోబల్ డిజిటల్ లిటరసీ మరియు ~~× ఎమ్పవర్‌మెంట్ సంస్థను స్థాపించి, ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తోంది. దీనితో పాటు "పోడ్‌కాస్ట్‌కు ప్రొడ్యూసర్‌గా ఉంటూ మహిళా సాధికారతకు తన వంతు తోడ్పాటు అందిస్తోంది.

రోజా భావోద్వేగ సందేశం.."కలల నుంచి గెలుపు వరకు.. అన్షు ప్రయాణం మాకు ఎంతో గర్వకారణం. నీ కష్టం, అంకితభావం నిన్ను ఇక్కడికి చేర్చాయి. ఇది కేవలం ఆరంభం మాత్రమే. నిన్ను చూస్తుంటే చాలా గర్వంగా ఉంది" అంటూ రోజా ఎమోషనల్ పోస్ట్ చేశారు. అన్షు సాధించిన ఈ విజయం తెలుగు వారందరికీ గర్వకారణమని, విదేశాల్లో చదువుకుంటున్న ఎంతోమంది విద్యార్థులకు ఆమె ఒక స్ఫూర్తి అని నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## పవన్ కు ప్రధాని మోదీ ఫోన్ కాల్ ఆ నమ్మకం ఉంది



**అమరావతి :** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు శస్త్రచికిత్స సైతం జరిగింది. కొంతకాలంగా శ్వాస సంబంధిత ఇ బ్బం దులతో సతమతవ వౌతున్నారు. ఇది మరి ంత తీవ్రం కావడంతో ఆసుపత్రిలో చేరారు. డాక్టర్లు ఆయనకు సర్జరీ చేశారు. ఇటీవలే వెలగపూడి సచివాలయంలో ఓ రివ్యూ మీటింగ్ లో పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురయ్యారు. ఆ వెంటనే అన్ని అధికారిక కార్యక్రమాలను రద్దు చేసుకుని హైదరాబాద్ అపోలో హాస్పిటల్స్ కు అడ్మిట్ అయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్లు ఆయనకు స్కానింగ్ చేశారు. సర్జరీ అవసరమని నిర్ణయించారు. దీంతో శనివారం సాయంత్రం ఆపరేషన్ చేశారు. ఇది విజయవంతంగా ముగి సింది. సైనసైటిస్ ఉండటం వల్ల ముక్కుకు సర్జరీ చేశారని చెబుతున్నారు. ఇది అధికారికంగా తెలియరావాల్సి ఉంది. శస్త్రచికిత్స తర్వాత పవన్ కళ్యాణ్ ఆరోగ్యం నిలకడగా ఉందని డాక్టర్లు తెలిపారు. కొద్దిరోజుల పాటు విశ్రాంతి తీసుకుంటే సరిపోతుందని సూచించారు. పవన్ కల్యాణ్ సర్జరీకి సంబంధించిన తాజా సమాచారాన్ని ఆయన భార్య అన్నా లెజినోవా సోషల్ మీడియాలో పంచుకున్నారు. పవన్ కోలుకుంటున్నారని తెలిపారు. సర్జరీ నేపథ్యంలో పవన్ కల్యాణ్ కు పలువురు ప్రముఖులు ట్వీట్లు చేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ స్పీడీ రికవరీని కోరుతూ ట్వీట్లు పోస్ట్ చేశారు. ఆయన మేనల్లుడు, ప్రముఖ నటుడు సాయిధరమ్ తేజ కూడా త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ట్వీట్ చేశారు. పవన్ సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని కోరార. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళాణ్ గారితో మాట్లాడి, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నాను. ఆయన ఎంతో ధైర్య సాహసాలు కలిగిన వ్యక్తి. శ్రీ పవన్ కళ్యాణ్ గారు అతి త్వరలోనే కోలుకుంటారని నమ్ముతూ ఆయన సంపూర్ణ ఆరోగ్యం అదే నరేంద్ర స్పందించారు.

# అమరావతి, మావిగన్ రెండూ వేస్తే ఎలాగో చెప్పిన సాయిరెడ్డి..



**అమరావతి :** ఏపీ రాజధానిగా చంద్రబాబు అభివృద్ధి చేస్తున్న అమరావతి పాటు వైఎస్ జగన్ ప్రతి పాదిస్తున్న మావిగన్ కూడా పనికిరావని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తేల్చి చెప్పేశారు. ఈ మేరకు ఆయన ఢిల్లీ రాజధాని అభివృద్ధి జరిగిన తీరును తెరపైకి తెచ్చారు. సుసం ఘటితమైన దార్శనికత, క్రమబద్ధమైన ప్రణా ళిక ద్వారా ఒక రాజధాని నగరాన్ని ఎలా అభి వృద్ధి చేయవచ్చో చెప్పడానికి న్యూఢిల్లీ ఉత్త మ ఉదాహరణలలో ఒకటిగా నిలుస్తు ందని సాయిరెడ్డి ట్వీట్ చేశారు. 1911లో స్థాపించిన ఢిల్లీని నగరాన్ని ఎడ్విన్ లూటియన్స్, హెర్బర్ట్ బేకర్ రూపొందించారని, దీనిని సుమారు 42.7 చ.కి.మీ (10,550 ఎకరాలు) విస్తీం ర్ణంలో నిర్మించారని తెలిపారు. ఈ పరిమిత స్థలంలోనే, ఇది ప్రధాన ప్రభుత్వ కార్యకలాపాలు, రాష్ట్రపతి భవన్, పార్లమెంట్ హౌస్, సెంట్రల్ సెక్రటేరియట్, అధికారిక నివాసాలను సమర్థవంతంగా ఇముడ్చుకుందన్నారు. 1931లో ?10 కోట్ల వ్య యంతో ఇది పూర్తయిందన్నారు. ద్రవ్యో ల్బణం, సాపేక్ష ఆర్థిక విలువను సర్దుబాటు చేసిన తర్వాత నేటి విలువలో దీని విలువ 10,000 కోట్లన్నారు. ఇటీవలి నగర అభివృద్ధి ప్రతిపాదనలతో పోలిస్తే ఈ వ్యయం చాలా తక్కువగానే ఉందన్నారు. దీనికి విరుద్ధంగా, అమరావతిని దాదాపు 217 చ.కి.మీ విస్తీర్ణ ంలో, ?1–1.5 లక్షల కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదించారని, ఇది ప్రధానంగా అప్పులపై ఆధారపడి ఉందని సాయిరెడ్డి తెలిపారు. ఇది ఆర్థిక వివేకం గురించిన ఒక ప్రాథమిక ప్రశ్నను లేవనెత్తుతుందన్నారు. ఒక రాజధాని నగరానికి విస్తారమైన భూ నిల్వలు లేదా అధిక రుణభారంతో కూడిన ఆర్థిక సహాయం అవసరం లేదని, దీనికి లక్ష్య స్పష్టత, అవసరమైన సంస్థలకు ప్రాధాన్యత ఇవ్వడం, దశలవారీగా, స్థిరమైన వృద్ధి అవసరమన్నారు. ఈ సూత్రాన్ని అనుసరించడం ద్వారా ఏపీ ప్రయోజనం పొందుతుందని, తక్షణ దృష్టి ప్రధాన పరిపాలనా మౌలిక సదుపాయాలు, శాసనసభ, సచివాలయం, న్యాయవ్యవస్థ, అవసరమైన పరిపాలనా కార్యాలయాలు, అంతర్గత భద్రత, ఉండాలన్నారు.

## నాగబాబు కూడా తగులుకున్నాడు



**అమరావతి :** ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ చిక్కుల్లో పడ్డారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి ఆయనకు పరువు నష్టం నోటీసు జారీ చేశారు. ప్రకాష్ రాజ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు హిందూ మనోభా వాలను దెబ్బతీశాయని ఆరోపిస్తూ ఈ నోటీసును పంపారు. ఇందులో పలు డిమాండ్లు ఉన్నాయి. వాటన్నింటినీ కూడా వారం రోజుల్లో ప్రకాష్ రాజ్ నెరవేర్చాలని, లేకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కొనాల్సి ఉంటుందని హెచ్చరించారు. కేరళలో ఇటీవలే జరిగిన ఓ కార్యక్రమంలో ప్రకాష్ రాజ్ సీతారామలక్ష్మణులపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఉత్తరాదికి చెందిన రామలక్ష్మణులు దక్షిణాది రీజియన్ కు చెందిన లంకపై దండయాత్ర చేసినట్లుగా రామాయణాన్ని వక్రీకరించారని భాను ప్రకాష్ రెడ్డి ఆరోపించారు. ఇది ఇతిహాసాన్ని తీవ్రంగా వక్రీకరించడమేనని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా ప్రముఖ నటుడు, జనసేన ఎమ్మెల్సీ నాగబాబు స్పందించారు. షార్ప్ అటాక్ కు దిగారు. శ్రీరాముడు హిందువులకు దైవం మాత్రమే కాదని, ఆయన ధర్మానికి, నిత్య సత్యానికి, న్యాయానికి ప్రతిరూపమని పేర్కొ న్నారు. ఇటువంటి అహంకారపూరక మాటలు మాటాడేవాళ్లు, అజ్ఞానులు మాత్రమే శ్రీరాముడిని కించపర్చుతారని వ్యాఖ్యానించారు. అటువంటి వారు తమను తాము మాత్రమే నిందించుకున్నట్టవుతుందని చెప్పారు. "ధర్మం అవిచ్ఛిన్నమైనదని, దాని రక్షకులు అజేయులని నాగబాబు అన్నారు. ధర్మానికి శపించారు.

# బిగ్ షాక్.. ఎన్నికల వేళ భారీ బ్లాస్ట్.. 17 మంది మృతి.. 9 మందికి సీరియస్

**తమిళనాడు:** తమిళనాడులోని ఓ బాణసంచా కార్మాగారంలో భారీ పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి ఆ ఫ్యాక్టరీలో పని చేస్తున్న 30 మందికి పైగా సిబ్బందిలో 17 మంది మృతి చెందారు. మరో తొమ్మిది మంది పరిస్థితి విషమంగా మారింది. రాష్ట్రంలోని విరుధునగర్ జిల్లా కట్టనార్ పట్టి గ్రామంలో ఏప్రిల్ 19 ఆదివారం రోజున ఈ ఘటన జరిగింది. పేలుడు జరిగిన విషయం తెలిసిన వెంటనే ఫైర్ అండ్ రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలను ముమ్మరం చేశారు. తమిళనాడులోని విరుధు నగర్ జిల్లా కట్టనార్ పట్టి గ్రామంలోని ఓ బాణసంచా ఫ్యాక్టరీలో ప్రమాదవశాత్తు భారీ పేలుడు సంభవించింది. టపాసులు పేలడంతో ఒక్కసారిగా ఫ్యాక్టరీ మొత్తానికి మంటలు వ్యాపించాయి. దీంతో కర్మాగారంలోని 17 మంది అక్కడికక్కడే సజీవ దహనం అయ్యారు. మరో 9 మంది తీవ్రంగా గాయాలైనట్లు సమా చారం. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు



ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీప ఆస్పత్రులకు తరలించి వైద్యం అంది స్తున్నారు.సంబంధిత వర్గాల సమాచారం ప్రకా రం.. ఆదివారం మధ్యాహ్న సమయంలో సిబ్బ ంది ఫైర్ క్రాకర్స్ ను ఓ చోట పేర్చుతుండగా పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి ఆ బిల్డింగ్ కూడా పాక్షికంగా దెబ్బతింది. ఈ బాణ సంచా ఫ్యాక్టరీ గోవిందనల్లూర్ కు చెందిన ముత్తు మానికమ్ అనే వ్యక్తికి సంబం ధించినదిగా తేలింది. పేలుడు ధాటికి అక్కడి పరిసర ప్రాంతాలు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డాయి. అంతేకాక ఆ ప్రాంతంలో తీవ్ర భయాందోళన నెలకొంది. క్షతగాత్రులను ప్రస్తుతం విరుధునగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఇక ఇదే ఘటనపై తమిళనాడు సీఎం స్టాలిన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని సూచించారు. మరోవైపు తమిళనాడులో మరో నాలుగు రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో భారీ పేలుడు ఘటన
ప్రజలను భయభ్రాంతులను చేసింది.

# శ్రీనగర్ లో ఇద్దరు అమెరికన్ల అరెస్టు శాటిలైట్ ఫోన్లతో దొరికిన వైనం..

**జమ్మూ కాశ్మీర్:** ఇవాళ జమ్మూ కాశ్మీర్ లోని శ్రీనగర్ కలకలం రేగింది. ఇద్దరు అమెరికా పౌరులు శ్రీనగర్ ఎయిర్ పోర్టులో పోలీసుల తనిఖీల సం దర్భంగా శాటిలైట్ ఫోన్లు తీసుకెళ్తూ దొరికారు. దీంతో పోలీసులు వెంటనే వారిని అదుపులోకి తీసుకున్నారు. విమా నాశ్రయ భద్రతా సిబ్బంది వారిని ప్రశ్నించి, తదుపరి విచారణ కోసం పోలీసులకు అప్పగించారు. దీంతో ఈ వ్యవహారం భద్రతపై మరోసారి ప్రశ్నలు లేవనెత్తింది.పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో ఒకరిని మోంటానాకు చెందిన జెఫ్రీ స్కాట్‌గా గుర్తించారు. అతని సామాను నుండి శాటిలైట్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు అధి కారులు తెలిపారు. ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా భారత్ లో





శాటిలైట్ ఫోన్‌ల వాడకంపై నిషేధం ఉంది. తురయా, ఇరిడియం ఫోన్‌ల వంటి పరికరాలు కఠినమైన నియ ంత్రణ పరిధిలోకి వస్తాయి. అనధికారికంగా వాటిని కలిగి ఉండటం భారత టెలిగ్రాఫ్ చట్టం, ఇతర భద్రతా నిబంధనల ప్రకారం నిర్బం ధం, అరెస్టు, స్వాధీనానికి దారి తీస్తుంది.
మన దేశంలో భద్రతా కారణాలతో కేంద్రం కఠినమైన టెలికాం ఆంక్షలను అమలు చేస్తుంది. గతంలో కూడా విదేశీయులు, భారత పౌరులు ఇద్దరూ ఇలాంటి కేసులలో చర్యలను ఎదుర్కొన్నారు. గత మే నెలలో, అమెరికాకు చెందిన ఒక నేత్ర వైద్యురాలి వద్ద ఇరిడియం శాటిలైట్ ఫోన్ దొరకడంతో ఆమెను పుదుచ్చేరి విమానాశ్రయంలో అడ్డుకున్నారు. ఆమెను హైదరాబాద్ వెళ్లే విమానం ఎక్కకుండా ఆపి, పోలీసు విచారణను ప్రారంభించారు.అలాగే దేశవ్యాప్తంగా విమానాశ్రయాలు, హోటళ్లలో అనధికారిక ఉపగ్రహ పరికరాలను కలిగి ఉన్నందుకు ఒక చైనా పౌరుడు, ఒక బ్రిటిష్ ఎగ్జిక్యూటివ్‌తో సహా అదుపులోకి తీసుకున్నారు.

# డీఎంకే కంచుకోటలో విజయ్ రోడ్ షో ఇసుక వేస్తే రాలనంత జనం


**తమిళనాడు :**అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గడువు సమీపిస్తోన్న కొద్దీ తమిళనాడులో ప్రచారం హోరెత్తుతోంది. డీఎంకే, అన్నా డీఎంకే, టీవీకే.. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. గెలిచి తీరాలనే పట్టుదలతో ఉన్నాయి. దీనికి అనుగుణంగా వ్యూహ ప్రతివ్యూహాలను రూపొందిం చుకుం టోన్నాయి. టీవీకే పూర్తిస్థాయిలో ఎన్నికల బరిలో నిల్చోవడం వల్ల త్రిముఖ పోరు ఏర్ప డింది. దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ హోరాహోరి పోరు తప్పకపోవచ్చు.తమిళనాడు శాసనసభ ఎన్నికల పోలింగ్ ఈ నెల 23వ తేదీన జరగనుంది. మే 4న ఓట్లను లెక్కిస్తారు. ఈ పరిణామాల మధ్య టీవీకే అధినేత విజయ్ పోటీ చేస్తోన్న పెరంబూరు, తిరుచిరాపల్లి ఈస్ట్ నియోజక వర్గాలపై అందరి దృష్టీ నిలిచింది. ఆయా చోట్ల విజయ్ అరంగేట్రం చేయడం రసవత్తర పోరుకు తెరలేపింది.కరూరు తొక్కిసలాటలో మృతి చెందిన వారికి మీ నివాళులు అర్పిం చండి.ఈ పరిణామాల మధ్య విజయ్.. తిరుచిరాపల్లి ఈస్ట్ లో అడుగు పెట్టారు.



ఆయన పోటీ చేస్తోన్న రెండు నియోజకవర్గాల్లో ఇదీ ఒకటి. ఈ మధ్యాహ్నం ఆయన నేరుగా తిరుచ్చి ఎయిర్ పోర్ట్ కు చేరుకున్నారు. ఆయన పార్టీ నాయ ఁకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి రోడ్ షో నిర్వహి ంచారు. వేలాదిమంది ప్రజలు ఇందులో పాల్గొన్నారు. రోడ్డుకు ఇరువైపులా నిల్చుని, విజిల్ ఊదుతూ, ప్లకార్డులను పట్టుకుని కనిపించారు.తిరుచిరాపల్లి ఈస్ట్ లో సిట్టింగ్ డీఎంకే ఎమ్మెల్యే ఇనిగో ఎస్ ఇరుదయరాజ్ ను ఢీకొంటున్నారు విజయ్. 2011లో ఏర్పడిన స్థానం ఇది. మొదటి రెండు ఎన్నికల్లో ఏఐఏడీఎంకే ఆధీన ంలో ఉండగా, 2021లో డీఎంకే గెలుచ ఁకుంది. గత ఎన్నికల్లో ఇనిగో ఇరుదయరాజ్ ఎస్, మాజీ ఎమ్మెల్యే వెల్లమండి నటరాజన్‌పై 53,797 ఓట్ల భారీ తేడాతో విజయం సాధిం చారు. అలాంటి అభ్యర్థులను తొలిసారిగా ఎన్నికల్లో పోటీ చేస్తోన్న విజయ్ తలపడ తోండటం ప్రాధాన్యతను సంతరించుకుంది.
ఈ స్థానాన్ని తిరిగి దక్కించుకోవడానికి ఏఐఏడీఎంకే జీ. రాజశేఖరన్‌ను రంగంలోకి దింపింది. వృత్తిరీత్యా ఇంటీరియర్ డిజైనర్ కన్సల్టెంట్‌గా ఉన్న రాజశేఖరన్.. ట్రిచీలోని ఏఐఏడీఎంకే కోశాధికారి, ఐటీ విభాగ సభ్యుడు కూడా. గత ఎన్నికల్లో భారీ విజయం సాధించడంతో తిరుచ్చి తూర్పులో డీఎంకేకు స్పష్టమైన ఆధిక్యత ఉంది. దాని పొరుగునే ఉన్న తిరుచిరాపల్లి వెస్ట్ నియోజకవర్గానికి స్వయానా డీఎంకే మంత్రి కెఎన్ నెహ్రూ ప్రాతినిధ్యాన్ని వహిస్తోన్నారు. తిరుచ్చి పడే అవకాశం ఉంది.

# సూపర్ రిచ్ కంట్రీగా భారత్.. బయటపడ్డ 42.5 టన్నుల బంగారం..

**న్యూఢిల్లీ :**భారతీయులను బంగారాన్ని విడివిడిగా చూడలేం.. బంగారంతో అంత మమేకం అవు తారు మనవాళ్లు. ఫంక్షన్ ఏదైనా ఒంటి నిండా ఆభరణాలతో రెడీ అవ్వాలని కోరుకుంటారు. ఇప్పుడే కాదు అశోకుని కాలం నుంచి భారత్ బంగారంపై ఎనలేని ప్రేమని ప్రదర్శిస్తూ వస్తో ంది. ఇక ప్రస్తుతం దేశంలో బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. హైదరాబాద్ లో తులం బంగారం రూ. లక్షా 50 వేలకు పైనే ఉంది. దాంతో బంగారం కొనాలంటే ప్రజలు భయపడే పరిస్థితి ఏర్పడింది. పైగా ప్రస్తుతం పెళ్లిళ్లు, శుభకార్యాలు సీజన్ కావడంతో బం గారం కొనకుండా ఉండలేని పరిస్థితి నెలకొంది. దాంతో చేసేదేంలేక రూ. లక్షలు ఖర్చు చేసి మరీ బంగారం కొనేస్తు న్నారు.ఇక ఏటా భారత్



విదేశాల నుంచి దాదాపు 800 టన్నుల బంగారాన్ని దిగుమతి చేసుకుంటోంది. దీని కోసం భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేస్తోంది. అయితే ఇప్పుడు భారతీ యు లకు గుడ్ న్యూస్. భారత్ కు జాక్ పాట్ తగి లింది. ఏపీలోని కర్నూల్ జిల్లాలో భారీ బంగారు గని బయటపడింది. కొత్త బంగారు గని వల్ల భారత ఆర్థిక వ్యవస్థ మరింత మెరుగుపడే అవకాశం ఉంది. బంగారం దిగుమతులు కూడా తగ్గే అవకాశం ఉన్నట్లు తెలు స్తోంది.ఏపీలోని కర్నూలు జిల్లాలో దాదాపు 42.5 టన్నుల బంగారం నిల్వలు ఉన్నట్లు సమాచారం. కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలోని జొన్నగిరిలో.. దేశంలోనే తొలి సారిగా మొదటి ప్రైవేట్ బంగారు గని ఇదే కావడం విశేషం. దీనిని జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహి స్తోంది. ఇక ఈ ప్రాంతంలో మొత్తం 42.5 టన్నుల బంగారం నిక్షేపాలు ఉన్నట్లు అంచనా.అలాగే ప్రస్తుతం తవ్వకాలకు 13.1 టన్నుల బంగారం సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఇక ఈ గని ద్వారా ఏడాదికి దాదాపు 1000 కిలోల స్వచ్ఛమైన బంగారాన్ని ఉత్పత్తి పెట్టుకున్నారు.

# శివాంగి గర్జన: నాలుగు గంభీర చీతాల ల్యాండింగ్



**కర్ణాటక :**కర్ణాటక వన్యప్రాణుల సంరక్షణ చరిత్రలో ఒక నూతన అధ్యాయం మొదలైంది. ఒకప్పుడు భారతీయ అడవుల్లో గంభీరంగా సంచరించి, కాలక్రమేణా కనుమరుగైన చీతాలు మళ్లీ కన్నడ నాట అడుగుపెట్టాయి. దక్షిణాఫ్రికా నుంచి దిగుమతి చేసుకున్న నాలుగు చీతాలు శనివారం (ఏప్రిల్ 18, 2026) సాయంత్రం 4:47 గంటలకు కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నాయి. వీటి రాకతో బన్నెరఘట్ట బయోలాజికల్ పార్కుకు సరికొత్త కళ రానుంది.ఈ అరుదైన అతిథులకు స్వాగతం పలికేందుకు కర్ణాటక అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రే స్వయంగా విమానాశ్రయానికి చేరుకున్నారు. కల్బుర్గి నుంచి హైదరాబాద్ మీదుగా ప్రయాణించి వచ్చిన ఆయన, చీతాల ప్రవేశ ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించారు. విమానాశ్రయంలోని కార్గో విభాగంలో అన్ని తనిఖీలు పూర్తి చేసిన అనంతరం, భారీ భద్రత మధ్య వీటిని బన్నెరఘట్ట పార్కుకు తరలించారు. స్థానికంగా 'శివాంగి'లుగా పిలవబడే ఈ చీతాల రాక రాష్ట్ర పర్యాటక రంగానికి పెద్ద ఊతం ఇస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.
వేరే ఖండం నుంచి, భిన్నమైన వాతావరణం నుంచి వచ్చినందున ఈ చీతాల ఆరోగ్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. నిబంధనల ప్రకారం, వీటిని కనీసం 30 రోజుల పాటు కఠినమైన క్వారంటైన్‌లో ఉంచుతారు. ఈ కాలంలో పశువైద్య నిపుణుల బృందం వీటి ప్రవర్తన, ఆహారపు అలవాట్లు మరియు స్థానిక వాతావరణానికి అవి ఎలా స్పందిస్తున్నాయనే అంశాలను నిశితంగా పరిశీలిస్తుంది. అంటు వ్యాధులు సోకకుండా, ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా నియంత్రిత ఆహారాన్ని అందించాలని అటవీ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి."ఒకప్పుడు మన అడవుల్లో స్వేచ్ఛగా తిరిగిన ఈ అద్భుతమైన జంతువులు ప్రస్తుతం అడవిలో ఎక్కడా లేవు" అని మంత్రి ఈశ్వర్ ఖండ్రే గుర్తు చేశారు. జంతు ప్రదర్శనశాలల ద్వారా వీటిని మళ్లీ ప్రజలకు పరిచయం చేయడం వల్ల, అంతరించిపోతున్న జాతుల పట్ల అవగాహన పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బన్నెరఘట్ట పార్కులో చీతాల రాకతో పర్యాటకుల సంఖ్య భారీగా పెరుగు తుందని, తద్వారా పర్యాటక ఆదాయం పెరగడమే కాకుండా వన్యప్రాణి విద్యలో ఇదొక కీలక మైలురాయిగా నిలుస్తుందని అధికారులు భావిస్తున్నారు.

# సింధూ నదీ జలాలపై భారత్, పాకిస్థాన్ సంచలన నిర్ణయం

**న్యూఢిల్లీ :**సింధూ నది జలాల ఒప్పందం భారత్, పాకిస్థాన్ మధ్య జరిగింది. 1960 లో ఇరు దేశాల మధ్య వరల్డ్ బ్యాంక్ మధ్యవర్తిత్వంతో ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంలో భాగంగా రావి, బియాస్, సట్లెజ్ నదులు భారత్ కు అలాగే ఇండస్, జీలమ్, చీనాబ్ నదులు పాకిస్థాన్ కు కేటాయించడం జరిగింది. ఇక సింధూ నది భారత్– పాకిస్థాన్ లో దాదాపు 30 కోట్ల మందికి లైఫ్ లైన్ గా మారింది. ఇరు దేశాల్లో వ్యవసాయం, పరిశ్రమలు, జీవనోపాధి, ఎనర్జీ ఉత్పత్తికి సింధూ నది ఎంతగానో ఉపయోగపడుతోంది .సింధూ నదీ జలాల వినియోగంపై ఎప్పుడో 1960లో భారత్, పాకిస్థాన్ మధ్య ఒప్పందం జరిగింది. అయితే దాదాపు 6 దశాబ్దాలుగా ఇరు దేశాల మధ్య జరిగిన ఎన్నో యుద్ధాలు, ఆటుపోట్లను తట్టుకుంటూ కోట్ల మంది అవసరాలను తీర్చుతూ వస్తోంది సింధూ నది. కానీ గతేడాది ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. దాంతో పాకిస్థాన్ పై భారత్ కఠిన ఆంక్షలు అమలు చేస్తోంది. అందులో భాగంగానే ఇరు



దేశాల మధ్య ఉన్న సింధూ నది జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. దాంతో పాకిస్థాన్ కు నీళ్లు బంద్ అయ్యాయి.ఇక పాకిస్థాన్ లోని వ్యవసాయ రంగానికి, తాగునీటికి సింధూ నది ప్రముఖ పాత్ర పోషిస్తోంది. అయితే ఈ నీటిని భారత్ నిలిపివేసిన నేపథ్యంలో అక్కడి ప్రజలకు నీటి కష్టాలు తీవ్రతరం అయ్యాయి. వేసవి కావడంతో ఆ పరిస్థితి మరింత పెరిగింది. నీటి కొరత కారణంగా పాకిస్థాన్ లోని అనేక ప్రాంతాలు ఎడారిని తలపిస్తున్నాయి. ఇక సింధూ నదిపై కిషన్ గంగ, రాట్లే జల విద్యుత్ ప్రాజెక్ట్ లపై భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. పాకిస్థాన్ ఇదే వ్యవహారంపై కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ను ఆశ్రయించింది. అయితే భారత్ మాత్రం ఈ వివాదంలో న్యూట్రల్ ఎక్స్ పర్ట్ ప్రక్రియను కోరుతోంది.ఇక సింధూ నది జలాల ఒప్పం దంలోని అప్పటి నిబంధనలను సవరించాలని భారత్ కోరుతోంది. ప్రస్తుతం మారుతున్న టెక్నాలజీ, జనాభా అవసరాలకు అనుగుణంగా మార్పులు చేర్పులు చేయాలని భారత్ వాదిస్తోంది. అయితే సింధూ నది జలాల ఒప్పందంపై ఇరు దేశాల మధ్య తిరిగి చర్చలు ప్రారంభం కావాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. హిమాలయాల్లో మంచు కరగడం అలాగే వర్షపాతంలో మార్పుల కారణంగా నదీ ప్రవాహంపై ప్రభావం పడుతోందని దాంతో ఇరు దేశాల మధ్య సాంకేతిక సహకారం
ఎంతైనా అవసరం అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# తమిళనాట ఆ నియోజకవర్గాల్లో పోలింగ్ రద్దయ్యే ఛాన్స్





**తమిళనాడు :**తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సమరం తుది అంకానికి చేరుకుంది. ప్రచారం ముగిసే సమయానికి ప్రధాన పార్టీల మధ్య పోటీ 'ఓట్ల' నుంచి 'నోట్ల' స్థాయికి చేరడం ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున నగదు పంపిణీ జరుగుతుందనే ఆరోపణల నేపథ్యంలో, ఎన్నికల సంఘం అత్యంత కఠినమైన చర్యలకు సిద్ధమవుతోంది. విశ్వసనీయ వర్గాల సమా చారం ప్రకారం, నగదు ప్రవాహం అదుపు తప్పిన నియోజకవర్గాల్లో పోలింగ్‌ను రద్దు చేసే యోచనలో అధికారులు ఉన్నట్లు తెలు స్తోంది. రాష్ట్రంలోని డీఎంకే, అన్నాడీఎంకే వంటి ప్రధాన పార్టీలు ఓటర్లను ఆకర్షిం చేందుకు భారీగా వ్యయం చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. సామాన్య నియోజకవర్గాల్లో ఒక్కో ఓటుకు రూ. 1,000 నుంచి రూ. 2,000 వరకు పంపిణీ జరుగు తుండగా.. వీఐపీ అభ్యర్థులు బరిలో ఉన్న చోట్ల ఈ ధర ఏకంగా రూ. 5,000 మార్కును దాటేసింది. ఇప్పటికే మొదటి విడత పంపిణీ పూర్తయిందని, ఏప్రిల్ 21వ తేదీ రాత్రి స్వతంత్ర బృందాల ద్వారా చివరి విడత 'ఆపరేషన్ క్యాష్'ను అమలు చేసేందుకు పార్టీలు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి.రాడార్‌లో 15 కీలక నియోజకవర్గాలు..రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 15కు పైగా నియోజకవర్గాలు ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యక్ష నిఘాలో ఉన్నాయి. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, ఐటీ అధికారులు నిరంతరం దాడులు నిర్వహిస్తూ ఆధారాలను సేకరిస్తున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన హేమాహేమీలు పోటీ పడుతున్న స్థానాల్లో నగదు ప్రవాహాన్ని అడ్డుకోవడం అధికారులకు సవాలుగా మారింది. సేకరించిన ఆధారాలను క్రోడీకరించి, ఢిల్లీలోని కేంద్ర కార్యాలయానికి నివేదించాలని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ నివేదికల ఆధారంగానే ఎన్నికల నిర్వహణపై ఈసీ తుది నిర్ణయం తీసుకోనుంది.
గతంలో కూడా తమిళనాడులో నగదు పంపిణీ కారణంగా కొన్ని నియోజకవర్గాల్లో ఎన్నికలు వాయిదా పడిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు మళ్ళీ అదే పరిస్థితి పునరావృతమయ్యేలా కనిపిస్తోంది. భారీ ఎత్తున నగదు పంపిణీ జరిగినట్లు నిరూపితమైతే, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడేందుకు సదరు నియోజ కవర్గాల్లో పోలింగ్‌ను రద్దు చేయడం ఒక్కటే మార్గమని ఎన్నికల నిపుణులు అభిప్రా యపడు తున్నారు. పోలింగ్‌కు ముందు చివరి రెండు రోజులు అత్యంత కీలకం కానున్న నేపథ్యంలో, అదనపు బలగాలతో నిఘాను మరింత ముమ్మరం చేశారు. మొత్తానికి, తమిళనాడులో 'ప్రజాస్వామ్యం' గెలుస్తుందా లేక 'ధనస్వామ్యం' రాజ్యమేలుతుందా అన్నది ఈసీ తీసుకునే కఠిన నిర్ణయాలపైనే ఆధారపడి ఉంది.

# తమిళనాడులో క్లీన్ స్వీప్ విజేతను తేల్చేసిన ఏఐ..

**తమిళనాడు :**తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు మరో మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ జరగనుంది. ఎల్లుండితో ఎన్నికల ప్రచారం కూడా ముగియబోతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో ఓటరునాడిని తెలుసుకునేందుకు పలు సర్వే సంస్థలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. అయితే ఈ సర్వేలన్నింటినీ కలిపి ఏఐ తన అంచనాలను వెల్లడిస్తోంది. ఇందులో రాష్ట్రంలో ఈసారి కూడా ఓటర్లు క్లీన్ స్వీప్ తీర్పు ఇవ్వబో తున్నట్లు తేలిపోయింది.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలుచుకునేందుకు డీఎంకే (ఐవీఖ)కూటమికి 77 శాతం అవకాశం ఉందని ఆ తర్వాతి స్థానాల్లో ఏఐఏడీఎంకే కూటమికి 15 శాతం, టీవీకేకు 9 శాతం అవకాశాలు ఉన్నట్లు పాలిమార్కెట్ ప్రిడిక్షన్



మార్కెట్ చూపిస్తోంది. వాస్తవానికి తాజాగా వెలువడిన సర్వేల్లో మెజార్టీ డీఎంకే కూటమికే మొగ్గు ఇచ్చాయి. జేవీసీ పోల్ వంటి కొన్ని సర్వేలు మాత్రం ఏఐఏడీఎంకే కూటమికి 131-150 సీట్లు, డీఎంకే 80-101 సీట్లు గెలుచుకుంటాయని అంచనా వేశాయి. ఈ నేపథ్యంలో మొత్తం సర్వేల సారాంశంగా ఏఐ ఇస్తున్న తీర్పు ప్రాధాన్యం సంతరిం చుకుంది. తమిళనాడులో మరోసారి అధికారం చేజిక్కించుకునేందుకు డీఎంకే కూటమి చేస్తున్న ప్రయత్నాలకు తాజాగా కేంద్రం పార్లమెంట్ లో తెచ్చిన నియోజకవర్గాల పునర్విభజన బిల్లు ఆజ్యం పోసింది. లోక్ సభ సీట్ల పెంపులో బీజేపీ తమిళనాడుతో పాటు దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తోందన్న వాదనను సీఎం ఎంకే స్టాలిన్ బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. చివరికి ఈ బిల్లు లోక్ సభలో వీగిపోవడంతో బీజేపీపై తమిళనాడు సాధించిన విజయంగా దీన్ని తమిళ పార్టీలు అభివర్ణి స్తున్నాయి. ఇదంతా అన్నాడీఎంకే-బీజేపీ కూటమికి మైనస్ గా మారబోతోందని తెలుస్తోంది. ఇక విజయ్ కొత్త పార్టీ టీవీకే పలు చోట్ల డీఎంకే ఓట్లకు, సీట్లకు గండికొ ట్టబోతోందని
ఇప్పటికే పలు సర్వేలు
వెల్లడించాయి.

# ద్రౌపది వస్త్రాపహరణాన్ని తలపించిన విపక్షాల చర్య: యోగి ఆదిత్యనాథ్

**లక్నో:** మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోవడంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ విపక్షాలపై నిప్పులు చెరిగారు. విపక్షాలు మహిళా వ్యతిరేకులని, మహి ళలకు రాజకీయ సాధికారత కల్పి ంచేందుకు ఉద్దేశించిన బిల్లును అడ్డుకు నేందుకు ఉద్దేశపూర్వకంగా కుట్ర చేశారని ఆరోపించారు. వీరిని మహిళలు ఎన్నటికీ క్షమించరని అన్నారు. పార్లమెంటులో విపక్షాల ప్రవర్తన నిండుసభలో 'ద్రౌపది వస్త్రాపహరణ' ఘట్టాన్ని గుర్తుకు తెచ్చిందన్నారు. ఆదివారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యోగి ఆదిత్యనాథ్‌తో పాటు కేంద్ర మహిళా శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణ దేవి, ఉత్తరప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు భూపేంద్ర చౌదరి, మంత్రులు ఓం ప్రకాష్ రాజ్‌భర్,



సంజయ్ నిషాద్ పాల్గొన్నారు.నారీశక్తి వందన్ చట్టానికి బలం చేకూర్చే ప్రతిపాదిత సవరణ లోక్‌సభలో ఆమోదం పొందినట్లయితే అన్ని పార్టీలకు కూడా ఆ ఘనత దక్కేదని యోగి ఆదిత్యనాథ్ అన్నారు. విపక్షాల మహిళా వ్యతిరేక ప్రవర్తన మహిళందరికీ ఆగ్రహం తెప్పించిందని, కాంగ్రెస్‌తో పాటు 'ఇండియా' కూటమి భాగస్వాములైన ఎస్పీ, ఆర్జేడీ, డీఎంకే ఇతర పార్టీలకు కూడా ఈ పాపంలో భాగం ఉందని విమర్శించారు. దేశం, సమాజ ప్రయోజనాల కోసం ప్రధానమంత్రి తీసుకుంటున్న ప్రతి చర్యను అడ్డుకోవడమే విపక్షాలు పనిగా పెట్టు కున్నాయని ఆరోపించారు. 'పార్లమెంటులో 'ఇండి' కూటమి ప్రవర్తన నిండుసభలో ద్రౌపది వస్త్రాపహరణ ఘట్టాన్ని గుర్తుచేస్తోంది. విపక్షాలు ఏమాత్రం బాధ్యతలేని వ్యాఖ్యలు చేయడం వారి ప్రవర్తనను తేటతెల్లం చేసింది' అని అన్నారు.ముస్లిం మహిళలకు రిజర్వేషన్ రాజ్యాంగవిరుద్ధంముస్లిం మహిళలకు రిజర్వేషన్ ఇవ్వాలంటూ సమాజ్‌వాదీ పార్టీ పార్లమెంటులో చేసిన డిమాండ్ రాజ్యంగ విరుద్ధమని యోగి ఆదిత్యనాథ్ తప్పుపట్టారు. మతం పేరుతో రిజర్వేషన్లకు రాజ్యాంగం అనుమతించదని చెప్పారు.

# జూఖ ను చూస్తే కడుపు తరక్కుపోతోంది- మరో స్టార్ బ్యాటర్ అవుట్

ఈ ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ పరిస్థితి అధ్వాన్నం. ఏదీ కలిసి రావట్లేదు. ఇప్పటికే ఆడిన ఆరు మ్యాచ్ లల్లో నాలుగింట్లో ఓడింది. నాలుగు పాయింట్లతో ఏడో స్థానంలో కొనసాగుతోంది. వరుసగా రెండు మ్యాచ్ లల్లో విజయాలు సాధించి గాడినపడిందనుకునే లోపే సన్ రైజర్స్ హైదరాబాద్ రూపంలో భారీ అడ్డంకి ఎదురొచ్చింది. దీన్ని అధిగమించలేక చతికలిపడిందా మోస్ట్ సక్సెస్ ఫుల్ టీమ్. అటు ధోనీ కూడా అందుబాటులో ఉండట్లేదు. అదిగో ఇదిగో అంటూ ప్రతి మ్యాచ్ కూ దాటవేస్తోన్నాడు.

ఈ పరిస్థితుల్లో చెన్నై సూపర్ కింగ్స్ కు మరో షాక్ తగిలింది. యంగ్ స్టార్ బ్యాటర్ ఆయుష్



మాత్రే జట్టుకు దూరం అయ్యాడు. చెన్నై జట్టులో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ ఇతనొక్కడే. హామ్‌స్ట్రింగ్ గాయంతో మూడు వారాల పాటు అందుబాటులో ఉండట్లేదు.

శనివారం సన్‌రైజర్స్ హైదరాబాద్ జరిగిన మ్యాచ్ సందర్భంగా మాత్రేకు గాయం అయింది. రన్ తీస్తుండగా గాయపడ్డాడు. ఫిజియో టామీ సిమ్‌సెక్ చికిత్స తర్వాత కూడా అతను ఇబ్బంది పడ్డాడు. కనీసం సింగిల్ తీయలేకపోయాడు. తొందరపాటు షాట్‌తో అవుట్ అయ్యాడు. తన సహచరుడు రామకృష్ణ ఘోష్, ఫిజియో సహాయంతో మైదానం వీడాడు. ఈ గాయం వల్ల మాత్రే కనీసం నాలుగు మ్యాచ్‌లకు దూరం కానున్నట్లు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ తెలిపింది. 23న ముంబై ఇండియన్స్, 26న గుజరాత్ టైటాన్స్, మే 2న ముంబై ఇండియన్స్, 5న ఢిల్లీ కేపిటల్స్ తో మ్యాచ్ లకు అతను దాదాపుగా ఆడకపోవచ్చు.

రేపు ముంబైలో అతనికి స్కాన్ చేయనున్నారు. గాయం తీవ్రత ఇంకా తెలియట్లేదు. మూడు వారాలు దూరంగా ఉంటాడని అంచనా. మే 10న లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్‌కు తిరిగి వస్తాడని అనుకోవడం కూడా తొందరపాటే అవ్వొచ్చు. గాయానికి ముందే ఆయుష్ మాత్రే హామ్‌స్ట్రింగ్‌కు బ్యాండేజీ కనిపించింది. దీంతో అతను ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడాడు. మాత్రే గాయంపై హస్సీ మాట్లాడాడు. హామ్‌స్ట్రింగ్ ఇంజ్యూరీగా తేల్చాడు. స్కాన్ తర్వాతే దాని తీవ్రత తెలుస్తుందని చెప్పాడు. అతని గాయం వల్ల జట్టుకు నష్టమేనని, బెంచ్‌పై ఉన్న ఇతర ఆటగాళ్లకు అవకాశం వస్తుందని పేర్కొన్నాడు.

# మమ్మల్ని ముంచింది అదే- ఢిల్లీ మ్యాచ్ ఓటమిపై తేల్చేసిన ఆర్సీబీ..



బెంగళూరు చిన్న స్వామి స్టేడియంలో నిన్న ఢిల్లీ క్యాపిటల్స్ జరిగిన ఐపీఎల్ మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆరు వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఆర్సీబీ విధించిన 176 పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ చివరి ఓవర్లో మరో బంతి మిగిలి ఉండగానే ఛేదించింది. అయితే ఈ మ్యాచ్ ను చివరి ఓవర్ వరకూ తీసుకురావడంలో సఫలమైన ఆర్సీబీ.. లాస్ట్ మినిట్ లో డేవిడ్ మిల్లర్ ను నియంత్రించలేక చేతులెత్తేసింది. అయితే ఆర్సీబీ టీమ్ మేనేజ్‌మెంట్ మాత్రం దీని వెనుక మరో కారణం చెబుతోంది. ఢిల్లీతో మ్యాచ్ లో ఎక్కువ భాగం ఆ జట్టును బాగానే కట్టడి చేసినప్పటికీ, డేవిడ్ మిల్లర్, ట్రిస్టన్ స్టబ్స్ ఒక బంతి మిగిలి ఉండగా ఛేజింగ్‌ను పూర్తి చేయడంతో ఆ స్కోరు చాలా తక్కువని అర్థమైంది. ఈ నేపథ్యంలో సొంత గ్రౌండ్ లో తమ మొదటి ఓటమిపై స్పందిస్తూ.. ఆర్సీబీ క్రికెట్ డైరెక్టర్ మో బోబాట్.. జట్టు ఆటను అతిగా విశ్లేషించబోదని పేర్కొన్నారు. తాము పాజిటివ్ విషయాలను, ఇంకా మెరుగుపరుచుకోవాల్సిన అంశాలను ఎప్పుడూ పరిగణనలోకి తీసుకుంటామమన్నాడు. మొత్తంగా ఈ టోర్నీలో చాలా బాగా బ్యాటింగ్ చేస్తున్నామని, కాబట్టి ఈ మ్యాచ్ నుంచి కొన్ని పాఠాలు నేర్చుకుని, తర్వాతి మ్యాచ్‌లో తిరిగి మామూలు సాధారణ ప్రయత్నిస్తామన్నాడు.

# జురెల్ కళ్లుచెదిరే స్టంపింగ్.. మరో ఓటమి దిశగా కోల్‌కతా

పంతొమ్మిదో సీజన్‌లో తొలి విజయం కోసం నిరీక్షిస్తున్న కోల్‌కతాను టాపార్డర్ బ్యాటర్లు మళ్లీ ముంచేశారు. ఇన్నింగ్స్ తొలి బంతికే ఓపెనర్ టిమ్ సీఫర్ట్(0)ను ఆర్చర్ బౌల్డ్ చేయగా.. బర్గర్ ఓవర్లో ఫామ్‌లో లేని అజింక్యా రహానే(0) ఔటయ్యాడు. క్రీజులో కుదురుకున్నట్టే అనిపించిన కామెరూన్ గ్రీన్(27)ను ధ్రువ్ జురెల్ అద్భుతంగా స్టంపౌట్ చేయడంతో కోల్‌కతా మూడో వికెట్ కోల్పోయింది. సొంత గడ్డపై ఏ జట్టైనా చెలరేగిపోతుంది. కానీ, కోల్‌కతా నైట్ రైడర్స్ మాత్రం చతికిలపడుతోంది. వరుణ్ చక్రవర్తి(3-14), కార్తిక్ త్యాగి(3-22)ల ప్రదర్శనతో రాజస్థాన్ రాయల్స్‌ను 155కే కట్టడి చేసిన కోల్‌కతా బ్యాటింగ్‌లో తడబాటును కొనసాగించింది. ఆర్చర్ సంధించిన మొదటి బంతికే సీఫర్ట్(0) బౌల్డయ్యాడు. ఆ తర్వాతి ఓవర్లో



అజింక్యా రహానే(0)ను బర్గర్ వెనక్కి పంపాడు. ఓపెనర్లు డకౌటైన వేళ ఇంప్యాక్ట్ సబ్ రఘువంశీ(10 నాటౌట్) జతగా కామెరూన్ గ్రీన్(27) ధనాధన్ ఆడాడు. బౌండరీలతో స్కోర్ బోర్డును ఉరికిస్తున్న గ్రీన్‌ను బిష్ణోయ్ బోల్తా కొట్టించాడు. వైడ్ బాల్ ఆడబోయిన గ్రీన్‌ను.. జురెల్ రెప్పపాటులో స్టంపింగ్ చేశాడు.

# 'చేతబడిపై చర్యలు తీసుకోండి': బీసీసీఐకి సీఎస్కే ఫిర్యాదు

ఐపీఎల్ 2026లో భాగంగా శనివారం సీఎస్కే, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ అనంతరం సోషల్ మీడియాలో ఓ వింత చర్చ మొదలైంది. ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ విజయం సాధించిన తర్వాత సీఎస్కే ఓటమికి "చేతబడి" కారణమంటూ కొందరు సృష్టించిన ఫేక్ లెటర్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. నిమ్మకాయల మాయాజాలం.. మీమ్స్ వెల్లువ హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో ఓ వింత దృశ్యం కెమెరా కంటికి చిక్కింది. సీఎస్కే బ్యాటర్ శివమ్ దూబే క్రీజులో ఉన్న సమయంలో గ్యాలరీలోని ఓ సన్‌రైజర్స్ అభిమాని నిమ్మకాయను చేతిలో పట్టుకుని తిప్పుతూ ఏదో మంత్రాలు చదువుతున్నట్లు కనిపించాడు. సరిగ్గా అదే సమయంలో శివమ్ దూబే ఔటవ్వడం యాదృచ్ఛికంగా జరిగినా.. నెటిజన్లు మాత్రం దీనిని "చేతబడి" అంటూ మీమ్స్‌తో హోరెత్తించారు. ఈ మీమ్స్ రచ్చ అలా కొనసాగుతుండగానే.. కొందరు ఆకతాయిలు ఒక అడుగు ముందుకు వేసి ఏకంగా ఒక ఫేక్ లెటర్ సృష్టించారు. చెన్నై సూపర్ కింగ్స్ సీఈఓ కాశీ విశ్వనాథన్ సంతకంతో ఉన్నట్లుగా భ్రమ కలిగించేలా ఆ లెటర్ ఉంది. "సన్‌రైజర్స్ అభిమానులు చేసిన చేతబడి, క్షుద్ర పూజల వల్లే మా ప్లేయర్లు ఫామ్ కోల్పోయి వింతగా ఔట్ అయ్యారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోండి" అని అందులో రాసి ఉంది. అయితే ఈ లెటర్ పూర్తిగా నకిలీదని, ఫోటోషాప్ సాయంతో సృష్టించబడిందని ఫ్యాక్ట్ చెక్ సంస్థలు తేల్చాయి. బీసీసీఐకి కానీ, సీఎస్కే యాజమాన్యం కానీ ఇలాంటి వింత ఫిర్యాదు ఏదీ చేయలేదని స్పష్టమైంది.

ఈ ఫేక్ లెటర్ ఇంతలా వైరల్ కావడానికి మరో కారణం ఉంది. ఇటీవల బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో






స్థానిక డీజే సీఎస్కే ఆటగాళ్లను కించపరిచేలా వ్యవహరించాలని సీఎస్కే అధికారికంగా బీసీసీఐకి ఫిర్యాదు చేసింది. ఈ సంఘటన నిజం కావడంతో ఈ చేతబడి ఫిర్యాదు కూడా నిజమేనని చాలా మంది భ్రమపడ్డారు. ఐపీఎల్ అంటేనే జోష్.. అందులోనూ హైదరాబాద్–చెన్నై జట్ల మధ్య పోరు అంటే ఆ మజానే వేరు. ఈ క్రమంలో వచ్చే మీమ్స్ సరదాగా ఉన్నంత వరకు పర్వాలేదు కానీ, ఇలా అధికారిక లెటర్లను సృష్టించి భిప్రాయపడుతున్నారు.

# సన్‌రైజర్స్ లో ధురంధర్- ఒకే టికెట్ పై రెండు సినిమాలు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19 ఎడిషన్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయాల పరంపర కొనసాగుతోంది. శనివారం రాత్రి ఉప్పల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్‌పై 10 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో పాయింట్ల పట్టికలో దూసుకెళ్లింది. నాలుగో స్థానంలో నిలిచింది. ఇప్పటివరకు ఆరు మ్యాచ్ లను ఆడిన సన్ రైజర్స్ మూడింట్లో నెగ్గింది. మొత్తం ఆరు పాయింట్లు ఉన్నాయి ఈ జట్టు ఖాతాలో. తొలుత బ్యాటింగ్ కు దిగిన సన్ రైజర్స్ తొమ్మిది వికెట్ల నష్టానికి 194 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించడంలో చెన్నై తడబడింది. నిర్ణీత ఓవర్లలో 184 పరుగులు మాత్రమే చేయగలిగింది. చెన్నై ఇన్నింగ్ లో మాథ్యూ షార్ట్ ఒక్కడే టాప్ స్కోరర్. 34 పరుగులు చేశాడు. టాప్ ఆర్డర్ లో ఆయుష్ మాత్రే మినహా ఏ ఒక్కరు కూడా వేగంగా పరుగులు చేయలేకపోయారు. మాత్రే మాత్రమే 13 బంతుల్లో 30 పరుగులు బాదాడు. సంజు శాంసన్, రుతురాజ్ గైక్వాడ్, శివం దుబే వంటి బ్యాటర్లందరూ విఫలం అయ్యారు.

సన్‌రైజర్స్ హైదరాబాద్ లో ఓపెనర్ అభిషేక్ శర్మ మెరుపులు మెరిపించాడు. 15 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతని ఇన్నింగ్ లో ఆరు ఫోర్లు, నాలుగు సిక్సర్లు ఉన్నాయి. 268. 18 స్ట్రైక్ రేట్ ను నమోదు చేశాడు. మరోవంక హెన్రిక్ క్లాసెన్ అర్ధ సెంచరీతో సత్తా చాటాడు. 39 బంతుల్లో 59 పరుగులు చేశాడు. మినిమం గ్యారంటీతో పరుగులు రాబట్టుకుంటోన్నాడు క్లాసెన్. ఇప్పటికే తన ఖాతాలో ఉన్న ఆరెంజ్ క్యాప్ ను వదులుకోవట్లేదు. ఇద్దరు మినహా మరెవెరూ భారీగా పరుగులు చేయలేకపోయారు.


ట్రావిస్ హెడ్ ఈ మ్యాచ్ లో కూడా విఫలం అయ్యాడు. 23 పరుగులు మాత్రమే చేశాడు. కేప్టెన్ ఇషాన్ కిషన్ గోల్డెన్ డకౌట్ అయ్యాడు. అనికేత్ వర్మ- 2, నితీష్ కుమార్ రెడ్డి- 12, సలీల్ అరోరా- 13, లియామ్ లివింగ్ స్టన్- 1, శివాంగ్ కుమార్- 12 పరుగులు చేశారు. 195 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో చెన్నై ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. వరుసగా వికెట్లు పడ్డాయి. పవర్‌ప్లే ముగిసే సమయానికి మూడు వికెట్లను కోల్పోయింది.

నితీష్ రెడ్డి బౌలింగ్‌లో సంజూ శాంసన్ (7 పరుగులు) తొలి వికెట్‌గా వెనుతిరగగా, ఆ తర్వాత రుతురాజ్ గైక్వాడ్, ఆయుష్ కూడా పెవిలియన్ చేరారు. పవర్‌ప్లే ఆరు ఓవర్లలో చెన్నై మూడు వికెట్ల నష్టానికి 76 పరుగులు చేసింది. ఆ తర్వాత మాథ్యూ షార్ట్, సర్ఫరాజ్ ఖాన్ క్రీజులో నిలదొక్కుకున్నారు గానీ భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పలేకపోయారు. మలింగ బౌలింగ్‌లో నితీష్ రెడ్డికి క్యాచ్ ఇచ్చి సర్ఫరాజ్ ఖాన్ ఔటయ్యాడు. ఆ వెంటనే బ్రెవిస్ కూడా శివాంగ్ కుమార్ చేతికి చిక్కాడు. దీంతో 11 ఓవర్లలో 112/5 పరుగులు చేసింది.

ఈ దశలో చెన్నైకి మాథ్యూ షార్ట్, శివమ్ దూబే కాస్త ఆశలు రేకెత్తించినా, కీలక సమయంలో మాథ్యూ షార్ట్ వెనుతిరిగాడు. చివరి ఓవర్లలో శివం దూబే వేగంగా పరుగులు చేయాలని ప్రయత్నించాడు గానీ సాధ్యపడలేదు.

# మలుపు తిప్పిన మలింగా.. గెలిపించిన ప్రఫుల్ హింగే

ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. శనివారం ఉప్పల్ స్టేడియం వేదికగా ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 12 పరుగుల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్ పై గెలుపొందింది. ఇషాన్ మలింగా తీన్మార్ బౌలింగ్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పితే.. ప్రఫుల్ హింగే ఆఖరి ఓవర్‌ను కట్టడిగా వేసి విజయంలో కీలక పాత్ర పోషించాడు. 195 పరుగుల లక్ష్యఛేదనలో చెన్నై సూపర్ కింగ్స్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 184 పరుగులకే పరిమితమై ఓటమిపాలైంది. ఆయుష్ మాత్రే(13 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 30), మాథ్యూ షార్ట్(30 బంతుల్లో 3 ఫోర్లతో 34), శివమ్ దూబే(16 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 21) పోరాడినా ఫలితం లేకపోయింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లలో ఇషాన్ మలింగా(3/29) మూడు వికెట్లు తీయగా.. నితీష్ కుమార్ రెడ్డి(2/19) రెండు వికెట్లు పడగొట్టాడు. శివాంగ్ కుమార్(1/18), సాకిబ్ హుస్సేన్(1/32), ప్రఫుల్ హింగే(1/60) చెరో వికెట్ తీసారు .అంతకుముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 194 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ(22 బంతుల్లో




6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 59), హెన్రీచ్ క్లాసెన్(39 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 59) హాఫ్ సెంచరీలతో చెలరేగారు. సీఎస్‌కే బౌలర్లలో అన్షుల్ కంబోజ్(3/22), జెమీ ఓవర్టన్(3/37) మూడేసి వికెట్లు తీయగా..ముఖేష్ చౌదరి(2/21) రెండు వికెట్లు పడగొట్టాడు. గుర్జప్నీత్ సింగ్(1/34)కు ఒక వికెట్ దక్కింది.

మలుపు తిప్పిన మలింగా..195 పరుగుల లక్ష్య ఛేదనలో చెన్నై సూపర్ కింగ్స్ వరుసగా వికెట్లు కోల్పోయింది. పవర్ ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయినా.. ఆయుష్ మాత్రే దూకుడైన బ్యాటింగ్‌తో ఆ జట్టు 76 పరుగులు చేసింది. ఆ తర్వాత సర్ఫరాజ్ ఖాన్ మాథ్యూ షార్ట్ ఇన్నింగ్స్ నిలబెట్టే ప్రయత్నం చేయగా.. మలింగా దెబ్బతీసాడు.

సర్ఫరాజ్ ఖాన్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే డేంజరస్ డెవాల్డ్ బ్రేవిస్(0)ను శివాంగ్ కుమార్ క్యాచ్ ఔట్ చేయడంతో మ్యాచ్ సన్‌రైజర్స్ వైపు మళ్లింది. మాథ్యూ షార్ట్(34)ను మలింగా పెవిలియన్ చేర్చి మ్యాచ్‌ను ఉత్కంఠగా మార్చాడు. శివమ్ దూబే(21)ను హుస్సేన్ క్లీన్ బౌల్డ్ చేయగా.. అన్షుల్ కంబోజ్ భారీ సిక్సర్‌తో మ్యాచ్‌ను ఉత్కంఠగా మార్చాడు. గెలిపించిన ప్రఫుల్ హింగే..ఆఖరి ఓవర్‌లో సీఎస్‌కే విజయానికి 18 పరుగులు అవసరం కాగా.. ఇషాన్ కిషన్ ప్రఫుల్ హింగేకు బంతినిచ్చాడు. అప్పటికే అతను 3 ఓవర్లలో 53 పరుగులిచ్చుకోవడంతో అందరూ భయపడ్డారు. అందుకు తగ్గట్లే ప్రఫుల్ హింగే నోబాల్ వేసి టెన్షన్ పెట్టాడు. కానీ కట్టుదిట్టమైన బౌలింగ్‌తో 7 పరుగులే ఇచ్చి జేమీ ఓవర్టన్‌ను ఔట్ చేశాడు. దాంతో సన్‌రైజర్స్ విజయం లాంఛనమైంది. రాజస్థాన్ రాయల్స్‌తో గత మ్యాచ్‌లోనూ ప్రఫుల్ హింగే మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన సంగతి తెలిసిందే. తన అరంగేట్ర మ్యాచ్ ఫస్ట్ ఓవర్‌లోనే మూడు వికెట్లు తీసి రాజస్థాన్ పతనాన్ని శాసించాడు. తాజా మ్యాచ్‌లో తొలి 3 ఓవర్లలో విఫలమైనా.. ఆఖరి ఓవర్‌ను కట్టుదిట్టంగా వేసి మరోసారి హీరో అయ్యాడు.

# టీ20ల్లో సంచలనం.. వైభవ్ వికెట్‌తో చరిత్ర సృష్టించిన మిస్టరీ స్పిన్నర్..



పొట్టి క్రికెట్‌లో భారత ఆటగాడు వరుణ్ చక్రవర్తి సంచలనం సృష్టించాడు. మిస్టరీ స్పిన్నర్‌గా పేరొందిన వరుణ్ రెండొందల వికెట్ల క్లబ్‌లో చేరాడు. రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ఔట్ చేయడం ద్వారా వరుణ్ ఈ ఫీట్ సాధించాడు. పొట్టి ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 200ల వికెట్లు తీసిన భారత స్పిన్నర్‌గా అవతరించాడు. మొత్తంగా.. ఐదో బౌలర్‌గా ఘనత సొంతం చేసుకున్నాడీ లెగ్ స్పిన్నర్. ఐపీఎల్ సంచలనంగా భారత జట్టులోకి వచ్చిన వరుణ్ చక్రవర్తి టీ20ల్లో రెండొందల వికెట్లు తీశాడు. పంతొమ్మిదో సీజన్ ఐపీఎల్‌తో మళ్లీ ఫామ్ అందుకున్న ఈ లెగ్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ రికార్డును బ్రేక్ చేశాడు. చైనామన్ బౌలర్ కుల్దీప్ 160 ఇన్నింగ్స్‌ల్లో 200 వికెట్లు తీయగా వరుణ్ కేవలం 155 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ క్లబ్‌లో చేరాడు. అగ్రస్థానంలో అర్ష్‌దీప్ భారత బౌలర్లలో అందరికంటే తక్కువగా151 ఇన్నింగ్స్‌ల్లో రెండొందల వికెట్లతో అర్ష్‌దీప్ సింగ్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. జయదేవ్ ఉనాద్కాట్(162 ఇన్నింగ్స్‌లు), షమీ(165 ఇన్నింగ్స్‌లు)లు దక్కించుకున్నారు.

# చరిత్ర సృష్టించిన బంగారం: దశాబ్ద కాలంగా పసిడి 'విశ్వరూపం'..


భారతీయుల పాలిట 'బంగారం' కేవలం ఒక లోహం మాత్రమే కాదు.. అది తరతరాల నమ్మకం, శాశ్వత సంపదకు నిదర్శనం. నేడు ఏప్రిల్ 19, 2026న దేశవ్యాప్తంగా అక్షయ తృతీయ జరుపుకుంటున్న వేళ, రిటైల్ పెట్టుబడిదారులు మరోసారి బులియన్ మార్కెట్ వైపు పరుగులు తీస్తున్నారు. అయితే, ఈ ఏడాది అక్షయ తృతీయ మునుపటి కంటే చాలా ప్రత్యేకం. ఎందుకంటే, గత ఏడాది కాలంలో పసిడి ఇచ్చిన రాబడులు చూస్తుంటే సామాన్యులకే కాదు, ఆర్థిక నిపుణులకు కూడా మైండ్ బ్లాంక్ అవుతోంది. గత అక్షయ తృతీయ (2025) నుండి నేటి వరకు బంగారం ధరలు ఏకంగా 63.4% రాబడులను అందించాయి. ఇది ఇటీవలి కాలంలో అత్యంత బలమైన ర్యాలీలలో ఒకటిగా నిలిచింది. ఎంసీఎక్స్ గణాంకాల ప్రకారం.. 2025 ఏప్రిల్ 30న 10 గ్రాముల బంగారం ధర సుమారురూ. 94,611 ఉండగా, నేడు ఏప్రిల్ 18 నాటికి అది ఏకంగారూ. 1,54,609కి చేరుకుంది. అంటే కేవలం ఒకే ఏడాదిలో తులం బంగారంపై ఏకంగారూ. 59,998 పెరిగింది. భౌగోళిక రాజకీయ



అనిశ్చితులు, వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేయడం ఈ పెరుగుదలకు ప్రధాన కారణాలుగా నిలిచాయి. ఈ గణాంకాలను చూస్తుంటే, అస్థిరమైన స్టాక్ మార్కెట్ కంటే బంగారం నమ్మదగిన దీర్ఘకాలిక ఆస్తిగా తన కీర్తిని మరింత బలపర్చుకుంది. రూ. 2 లక్షల మైలురాయిని చేరుకుంటుందా ఇప్పుడు ఇన్వెస్టర్ల మెదడులో మెదులుతున్న ఏకైక ప్రశ్న.. వచ్చే అక్షయ తృతీయ నాటికి తులం బంగారంరూ. 2,00,000 మార్కును తాకుతుందా? అని. దీనిపై వెంతురా సెక్యూరిటీస్ కమోడిటీస్ హెడ్ ఎన్ఎస్ రామస్వామి సానుకూలంగా స్పందించారు. 2026 డిసెంబర్ నాటికి బంగారంరూ. 1.75 లక్షలకు చేరి, వచ్చే అక్షయ తృతీయ నాటికిరూ. 2 లక్షల మైలురాయిని తాకే బలమైన అవకాశాలు ఉన్నాయని ఆయన అంచనా వేశారు. 2026 ప్రారంభ ంలో నేరూ. 1.5 లక్షల కీలక స్థాయిని దాటడం అనేది మార్కెట్ నిర్మాణంలో వచ్చిన ప్రాథమిక మార్పుగా ఆయన అభివర్ణి ంచారు. బంగారం ధరలు రికార్డు స్థాయిలో పెరుగుతుండటంతో వినియోగదారుల కొనుగోలు తీరులో మార్పు వచ్చింది. గత పండుగ సీజన్‌తో పోలిస్తే దేశీయ టికెట్ సైజు (కొనుగోలు సామర్థ్యం) 69% పెరిగినప్పటికీ, ఫిజికల్ డిమాండ్ (టన్నేజీ) 31% పడిపోయింది. అంటే జనాలు భారీ ఆభరణాలకు బదులుగా.. శుభకరం కోసం బంగారం నాణేలు, మొగ్గు చూపుతున్నారు.

# రూపాయికి బంగారం: డిజిటల్ గోల్డ్ వెనుకున్న అసలు రిస్క్

భారతీయులకు బంగారం అంటే కేవలం లోహం కాదు, అదొక సెంటిమెంట్. పండుగలు, వివాహాల సమయంలో బంగారం కొనడం మనకు ఆచారంగా వస్తోంది. అయితే, మీరు కేవలం 'పెట్టుబడి' కోసమే బంగారం కొనాలనుకుంటే మాత్రం కొన్ని విషయాలు తప్పనిసరిగా తెలుసుకోవాలి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, బంగారం కొనే పద్ధతిని బట్టే మీ లాభాలు ఆధారపడి ఉంటాయి. సాంప్రదాయకంగా మనం కొనే బంగారు నగలు పెట్టుబడిగా చూస్తే అంత సమర్థవంతమైనవి కావు. దీనికి ప్రధాన కారణం 'తయారీ ఛార్జీలు' మిరా మనీ అనలిస్ట్ రోహన్ గోయల్ ప్రకారం, డిజైన్‌ను బట్టి 8% నుండి 25% వరకు మేకింగ్



ఛార్జీలు ఉంటాయి. దీనికి తోడు 3% జీఎస్టీ అదనం. అంటే, మీరు బంగారం కొన్నప్పుడే అసలు ధర కంటే 10–25% ఎక్కువ చెల్లిస్తున్నారు. మీరు తిరిగి అమ్మేటప్పుడు ఈ మేకింగ్ ఛార్జీలు, పన్నులు తిరిగి రావు. అందుకే నగలను 'వినియోగ వస్తువు'గా చూడాలి తప్ప, స్వచ్ఛమైన ఇన్వెస్ట్‌మెంట్‌గా కాదు. ఇటీవల పేటీఎం అమెజాన్ వంటి యాప్‌ల ద్వారా కేవలం ఒక్క రూపాయికే బంగారం కొనే 'డిజిటల్ గోల్డ్' ట్రెండ్ నడుస్తోంది. దీనివల్ల నిల్వ చేసే సమస్య ఉండదు, సురక్షితమైన వాల్ట్‌లలో మీ బంగారం భద్రంగా ఉంటుంది. అయితే, ఇందులో ఒక పెద్ద మైనస్ ఉంది. డిజిటల్ బంగారం అనేది ప్రస్తుతం భారతదేశంలో ఏ నియంత్రణ వ్యవస్థ పరిధిలో లేదు. ఇది భద్రత మరియు పారదర్శకతపై ఆందోళనలను పెంచుతుంది. చిన్న మొత్తంలో పొదుపు చేయడానికి ఇది బాగున్నా, భారీ పెట్టుబడులకు ఇది కొంత రిస్క్‌తో కూడుకున్నది. మీరు స్టాక్ మార్కెట్ ద్వారా బంగారం ధరను ట్రాక్ చేయాలనుకుంటే 'గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లు' ఉత్తమ ఎంపిక. ఇవి సెబీ పర్యవేక్షణలో ఉండటం వల్ల అత్యంత పారదర్శకంగా ఉంటాయి. నిల్వ సమస్య లేదు, స్వచ్ఛత గురించి ఆందోళన అవసరం లేదు. 2024 బడ్జెట్ ప్రకారం, భౌతిక లేదా డిజిటల్ బంగారాన్ని 24 నెలలు హోల్డ్ చేస్తే 12.5% పన్ను పడుతుంది.

## ధర్మ రక్షణ కోసం పరశురాముడి ఆగమనం.. 'మహావతార్ పరశురామ్' మోషన్ పోస్టర్ రిలీజ్




భారతీయ చలనచిత్ర రంగంలో యానిమేటెడ్ చిత్రాల సత్తాను చాటిన 'మహావతార్ నరసింహ' అఖండ విజయం తర్వాత, 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్' నుంచి రెండో అడుగు పడింది. హోంబలే ఫిల్మ్స్ మరియు క్లీమ్ ప్రొడక్షన్ సంయుక్తంగా నిర్మిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం "మహావతార్ పరశురామ్" మోషన్ పోస్టర్‌ను నేడు పరశురామ జయంతి సందర్భంగా చిత్ర బృందం విడుదల చేసింది.కేవలం 40 కోట్ల బడ్జెట్‌తో రూపొంది, బాక్సాఫీస్ వద్ద 300 కోట్లకు పైగా వసూళ్లతో రికార్డు సృష్టించిన 'మహావతార్ నరసింహ' చిత్రానికి కొనసాగింపుగా వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. దర్శకుడు అశ్విన్ కుమార్ విష్ణుమూర్తి దశావతారాల ఆధారంగా మొత్తం ఏడు చిత్రాలను ఈ యూనివర్స్‌లో భాగంగా రూపొందిస్తుండగా, రెండో చిత్రంగా పరశురాముడి కథను ఎంచుకున్నారు. తాజాగా విడుదలైన పోస్టర్‌లో యుద్ధ భూమిలో రక్తసిక్తమైన గొడ్డలిని ధరించి, రౌద్ర రూపంలో ఉన్న పరశురాముడిని చూపిస్తూ "ధర్మం పతనమైనప్పుడు పరశురాముడు ఉద్భవిస్తాడు.. ఆయన పాలకుడు కాదు, అధర్మాన్ని అంతమొందించే శక్తి" అని పేర్కొనడం విశేషం. సామ్ సి.ఎస్ సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రం అత్యాధునిక 3ఐ యానిమేషన్ సాంకేతికతతో సిద్ధమవుతోంది. విజయ్ కిరగందూర్ నిర్మాణంలో రూపుదిద్దుకుంటున్న ఈ భారీ చిత్రం తెలుగు, కన్నడ, హిందీ, తమిళం కానుంది.

## వాలీబాల్ నేపథ్యంలో టాలీవుడ్ తొలి స్పోర్ట్స్ డ్రామా.. 'వాలీ' మోషన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన క్రిష్




ప్రముఖ దర్శకుడు క్రిష్ జగర్లమూడి చేతుల మీదుగా విడుదలైన 'వాలీ' చిత్ర మోషన్ పోస్టర్ ప్రస్తుతం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. టాలీవుడ్ తెరపై వాలీబాల్ క్రీడ నేపథ్యంలో వస్తున్న మొట్టమొదటి స్పోర్ట్స్ డ్రామాగా గుర్తింపు పొందిన ఈ చిత్రం, టైటిల్ అనౌన్స్‌మెంట్‌తోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఫైర్‌వాటర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై జి. రోహన్ రెడ్డి నిర్మాణంలో, దిలీప్ కె. మనుకొండ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా మోషన్ పోస్టర్‌ను క్రిష్ తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా లాంచ్ చేసి చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మోషన్ పోస్టర్ చూస్తుంటే, ఒక గ్రామీణ నేపథ్యంలో సాగే క్రీడా పోరాటాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించబోతున్నారని స్పష్టమవుతోంది.

ఈ చిత్రం ప్రధానంగా తీరప్రాంత గ్రామీణ వాతావరణంలో సాగుతుంది. ఇద్దరు అన్నదమ్ముల మధ్య ఉండే అనుబంధం, వారి జీవితాల్లో వాలీబాల్ క్రీడ పోషించే కీలక పాత్ర, మైదానంలో వారు ఎదుర్కొనే సవాళ్లు మరియు వ్యక్తిగత భావోద్వేగాల చుట్టూ కథాంశాన్ని అత్యంత ఆసక్తికరంగా మలిచారు. ఈ సినిమాతో రోనిత్ జీఆర్‌జీ కథానాయకుడిగా వెండితెరకు పరిచయం అవుతుండగా, నిపుణ్ సత్య మరో ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. వీరిద్దరి నటన ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలవనుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. ఇక అభిగ్న్య వుత్తలూరు కథానాయికగా అలరించనుండగా, రవి వర్మ, కల్పలత, వడ్లమాని శ్రీనివాస్ వంటి అనుభవం ఉన్న నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

సాంకేతికంగా కూడా ఈ చిత్రం ఉన్నత ప్రమాణాలతో రూపొందుతోంది. అరుణ్ విజేకే సినిమాటోగ్రఫీ, ఔరానోవా స్టూడియోస్ అందించిన నేపథ్య సంగీతం మోషన్ పోస్టర్‌కు ప్రత్యేక ఆకర్షణను తీసుకొచ్చాయి. పవన్ కె. విప్పర్తి మరియు దిలీప్ కె. మనుకొండ సంయుక్తంగా అందించిన కథ, స్క్రీన్‌ప్లే ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేసేలా ఉంటాయని సమాచారం. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని ఉప్పాడ వంటి అందమైన తీరప్రాంతాల్లో షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ప్రస్తుతం శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటోంది. జి విక్రమ్ రెడ్డి సమర్పణలో వస్తున్న ఈ ప్రాజెక్టుకు శ్రీనివాస్ వ్యవహరిస్తున్నారు.

## అర్జున్ అంబటి యాక్షన్ థ్రిల్లర్... శ్రీవిష్ణు చేతుల మీదుగా 'పరమపద సోపానం' ట్రైలర్ లాంచ్




అర్జున్ అంబటి హీరోగా నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'పరమపద సోపానం' ట్రైలర్‌ను హీరో శ్రీవిష్ణు విడుదల చేశారు. పూరీ జగన్నాథ్ శిష్యుడు నాగ శివ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఆద్యంతం ఉత్కంఠ రేకెత్తించే అంశాలతో రూపొందింది. ట్రైలర్ లోని యాక్షన్ సన్నివేశాలు, రొమాంటిక్ ట్రాక్ సినిమాపై అంచనాలను పెంచేశాయి. దేవ్ జాండ్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని స్వయంభూ క్రియేషన్స్ నిర్మించింది. అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా సిద్ధమైన ఈ సినిమా ఏప్రిల్ 24న థియేటర్లలో సందడి చేయనుంది.టాలీవుడ్ యువ నటుడు అర్జున్ అంబటి కథానాయకుడిగా నటిస్తున్న సరికొత్త యాక్షన్ థ్రిల్లర్ 'పరమపద సోపానం'. వైవిధ్యమైన కథాంశంతో రూపొందుతున్న ఈ సినిమాపై టాలీవుడ్‌లో మంచి అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో, 'కింగ్ ఆఫ్ కంటెంట్' శ్రీవిష్ణు విడుదల చేసి చిత్ర బృందానికి తన మద్దతును ప్రకటించారు.స్టార్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ వద్ద శిష్యరికం చేసిన నాగ శివ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ట్రైలర్ చూస్తుంటే పూరీ స్టైల్‌లోని మాస్ అండ్ క్లాస్ అంశాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా హీరో అర్జున్ అంబటిని ప్రెజెంట్ చేసిన తీరు, యాక్షన్ సన్నివేశాలు మరియు రొమాంటిక్ ట్రాక్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి. జెన్నిఫర్ ఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో ఒక బలమైన సామాజిక అంశాన్ని కూడా చర్చించబోతున్నట్లు స్పష్టమవుతోంది.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న తమన్నా.. సంప్రదాయ దుస్తుల్లో మిల్కీ బ్యూటీ




ప్రముఖ సినీ నటి తమన్నా భాటియా ఆదివారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంది. సంప్రదాయ దుస్తుల్లో ఆలయానికి చేరుకున్న ఆమె, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా తన తిరుమల పర్యటనకు సంబంధించిన ఫోటోలను ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే, తమన్నా తదుపరి చిత్రం 'వ్వాన్' నటించబోతున్నారు. ఏక్తా కపూర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సిద్ధార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రలో కనిపిస్తుండగా, దీపక్ మిశ్రా మరియు అరుణాభ్ కుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం రక్షా బంధన్ కానుకగా ఈ ఏడాది ఆగస్టు 28న థియేటర్లలో విడుదల కానుంది.

## తెలుగులో ప్యూర్ ఛిల్లింగ్ హారర్ ఫిల్మ్: మైత్రీ- ప్రశాంత్ నీల్ బిగ్ ప్లాన్




టాలీవుడ్ లో భారీ కమర్షియల్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ అయిన పేరుపొందిన ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ రూట్ మార్చింది. ఓ ప్రయోగానికి తెర తీసింది. ఇప్పుడు హారర్ జానర్‌లోకి ప్రవేశిస్తోంది. కేజీఎఫ్ ఫేమ్ ప్రశాంత్ నీల్ తో కలిసి ఓ ఛిల్లింగ్ హారర్ మూవీని నిర్మిస్తోంది. ఈ సినిమా టైటిల్ ను కూడా ఆవిష్కరించిందీ ప్రొడక్షన్ హౌస్. దీనికి సంబంధించిన ఓ పోస్టర్ రిలీజ్ అయింది. ఫస్ట్ లుక్ లోనే ఏదో ఉందనిపించేలా చేసింది.ఈ మూవీ టైటిల్.. 418. ప్రశాంత్ నీల్ సమర్పణలో ఈ సినిమా తెరకెక్కుతోంది. యువ దర్శకుడు కీర్తన్ నాడగౌడ రూపొందిస్తోన్నారు. సూర్య రాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడాల ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. హారర్ జానర్ లో మైత్రీ మూవీ మేకర్స్ అడుగు పెట్టడం, దీనికోసం ప్రశాంత్ నీల్ తో కొలాబరేట్ కావడం టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయింది.టైటిల్ రిలీజ్ పోస్టర్ లో 418 అనే నంబర్ ప్రధానంగా కనిపిస్తోంది. రక్తపు మరకలతో లాక్ చేసి ఉన్న తలుపుపై ఆ అక్షరాలు ఉం డటం.. సినిమా డెప్త్ ను సూచిస్తోంది. మూసివున్న తలుపుల వెనుక ఉన్న మర్మం, 418 అనే అంకెల అంతరార్థం హాట్ టాపిక్ అయింది. డార్క్ సీక్రెట్స్, లోన్లీ నెస్.. ఇలా అన్నీ ఈ పోస్టర్ లో కలబోశాయి. ఎటువంటి కామెడీ లేకుండా ప్యూర్ హారర్ జానర్ లో తెరకెక్కుతోందనడానికి ఇవే ఉదాహరణలు."హారర్ సినిమాల్లో నవ్వడం ఇక చాలు.. ఇప్పుడు భయపడాల్సిన సమయం వచ్చింది.." అనే ట్యాగ్‌లైన్ కూడా పెట్టాడంటే దర్శకుడు కీర్తన్ నాడగౌడ గట్స్ హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే. పకడ్బందీ స్క్రీన్ ప్లేతో బౌండ్ స్క్రిప్ట్ రెడీ చేశాడాయన. ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న హారర్-కామెడీ జానర్ కు ఓ సవాల్. ఈ సినిమాకు వెంకీ జీజీ సంగీతం అందించగా, దినేష్ దివాకర్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చూసుకున్నారు. '418'లోని మిగిలిన నటీనటులు, సాంకేతిక ప్రకటించనున్నారు.

## ఆధ్యాత్మిక కలయిక.. 'వాల్మీకి రామాయణం' కోసం జతకట్టిన ఇళయరాజా




భారతీయ సంగీత శిఖరం, మాస్ట్రో ఇళయరాజా మరో అద్భుతమైన ఆధ్యాత్మిక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. బాలీవుడ్ నుంచి ప్రతిష్టాత్మక 'వాల్మీకి రామాయణం' రాబోతుండగా ఈ చిత్రానికి ఆయన సంగీతం అందించ బోతున్నాడు. ఈ విషయాన్ని తెలియజేస్తూ, ఇదొక ఆధ్యాత్మిక కలయిక.. సంగీతం ఇప్పుడు ఒక నైవేద్యం అంటూ చిత్ర బృందం సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.భావనా తల్వార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం, వాల్మీకి మహర్షి రచించిన అసలు సిసలు రామాయణ ఇతిహాసాన్ని వెండితెరపై ఆవిష్కరించనుంది. ఇప్పటికే భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రానికి ఇళయరాజా తన సంగీతంతో ప్రాణం పోయనున్నారు. విజువల్స్ మరియు సంగీతం పరంగా అత్యున్నత ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం 2026 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా విడుదల కానుంది.

## పవన్ కళ్యాణ్ హెల్త్ అప్‌డేట్ ఇచ్చిన చిరంజీవి.. స్పందించిన అల్లు అర్జున్, ఎన్టీఆర్, రామ్ చరణ్



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శస్త్రచికిత్స విజయవంతమైందని, ఆయన క్షేమంగా ఉన్నారని మెగాస్టార్ చిరంజీవి వెల్లడించారు. పవన్ కోలుకోవడానికి వారం రోజులు సమయం పడుతుందని, అభిమానులు ఆందోళన చెందవద్దని కోరారు. ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలు పవన్ త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియా వేదికగా ఆకాంక్షించారు. సంపూర్ణ ఆరోగ్యంతో ఆయన తిరిగి ప్రజా సేవలో పాల్గొనాలని వారందరూ మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కి శనివారం సాయంత్రం శస్త్రచికిత్స జరిగిందనే సంగతి తెలిసిందే. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ పలువురు సినీ రాజకీయ ప్రముఖులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. తన తమ్ముడి ఆరోగ్య పరిస్థితిపై మెగాస్టార్ చిరంజీవి తాజాగా అప్‌డేట్ ఇచ్చారు. పవన్ ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ మేరకు ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. ''కళ్యాణ్ బాబుకు వైద్య ప్రక్రియ విజయవంతంగా జరిగింది. ప్రస్తుతం ఆయన క్షేమంగా ఉన్నారు. ఆరోగ్యం నిలకడగా ఉంది. బాగా కోలుకుంటున్నారు. వైద్యులు చెప్పిన దాని ప్రకారం, ఆయన తన సాధారణ దినచర్యకు తిరిగి రావడానికి సుమారు ఒక వారం పట్టవచ్చు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీ అందరి ప్రేమకు, శ్రద్ధకు, ప్రార్థనలకు ధన్యవాదాలు. మనమందరం ఆయనను మన ఆలోచనలలో ఉంచుకుని, ఆయనకు మనోధైర్యం, ఓదార్పు లభించాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిద్దాం" అని చిరంజీవి పేర్కొన్నారు.పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజినోవా కూడా ఇన్స్టాగ్రామ్ వేదికగా హెల్త్ అప్డేట్ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ పోస్టుని ఇన్స్టా స్టోరీలో పెడుతూ.. "ఆయన కోలుకుంటున్నాడు. అంతా బాగానే ఉంది. థ్యాంక్యూ" అని పోస్ట్ చేశారు. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్ చరణ్, సాయి దుర్గ తేజ్ తదితరులు పవన్ కళ్యాణ్ ఆరోగ్యంపై స్పందించారు. ఆయన త్వరగా కోలుకోవాలంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు.''ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. నూతనోత్సాహంతో, సంపూర్ణ ఆరోగ్యంతో మీరు త్వరలోనే తిరిగి ప్రజా సేవలో పాల్గొనాలని కోరుకుంటున్నాను" అని ఎన్టీఆర్ ట్వీట్ చేశారు. "ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు త్వరగా కోలుకోవాలని, ఎప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాం క్షిస్తున్నాను. మీరు త్వరలోనే పూర్తి శక్తితో తిరిగి రావాలని కోరుకుం టున్నాను" అని అల్లు అర్జున్ పోస్ట్ చేశారు.

"ఆంధ్రప్రదేశ్ గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు త్వరగా, సంపూర్ణంగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. గతంలో కంటే మరింత దృఢంగా, మీరు తిరిగి విధుల్లోకి రావాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని రామ్ చరణ్ పేర్కొన్నారు. "నా ప్రియమైన చిన్న మామయ్య పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి. ప్రజల ప్రేమ, ప్రార్థనలతో పాటు.. మీరు త్వరగా కోలుకోవాలని కోరుతూ నా ప్రగాఢమైన ప్రేమను మీకు పంపుతున్నాను. శస్త్రచికిత్స చాలా విజయవంతంగా జరిగింది. మీరు మళ్ళీ అతి త్వరలోనే ప్రజలకు సేవ చేయడం చూడాలని నేను ఆశిస్తున్నాను. మీ అమూల్యమైన ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉం డండి" అని సాయి దుర్గ తేజ్ ఎక్స్ లో పోస్ట్ చేశారు.

## మీరు మారిపోయారు సార్.. 'వారణాసి' టీమ్‌కి సమ్మర్ హాలిడేస్ ఇచ్చిన జక్కన్న




సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' షూటింగ్‌కు చిన్న విరామం లభించింది. ఇప్పటికే 80 శాతం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు మే నెల మొత్తం సమ్మర్ బ్రేక్ ఇవ్వాలని రాజమౌళి నిర్ణయించారు. ఎండల తీవ్రత దృష్ట్యా నటీనటులు, సాంకేతిక నిపుణుల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన జక్కన్న, ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. సాధారణంగా సెట్‌లో చాలా కఠినంగా ఉండే రాజమౌళి, ఇలా టీమ్ కోసం షూటింగ్‌కు విరామం ప్రకటించడం ఇండస్ట్రీలో చర్చనీయాంశమైంది. టాలీవుడ్ ఇండస్ట్రీలోనే కాదు యావత్ సినీ ప్రపంచం అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ ఏదైనా ఉందంటే అది సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న 'వారణాసి'. ఈ సినిమా గురించి వినిపిస్తున్న ప్రతి చిన్న వార్త కూడా సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ విషయంలో రాజమౌళి తీసుకున్న ఒక కీలక నిర్ణయం ఫిల్మ్ నగర్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

సుమారు ?1,400 కోట్లకు పైగా బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీ భారతీయ సినిమా చరిత్రలోనే అత్యంత ఖరీదైన చిత్రంగా నిలవనుంది. ఇది ఒక 'గ్లోబ్‌ట్రోటింగ్ యాక్షన్ అడ్వెంచర్'. ఈ సినిమా కథ కాలమానాలకు అతీతంగా, సామాన్య శకం 512 నుండి భవిష్యత్తులోని 2027 వరకు సాగే సోషియో-ఫాంటసీ, సైన్స్ ఫిక్షన్ ఎలిమెంట్స్‌తో కూడి ఉంటుంది. రామాయణంలోని హనుమంతుడి లక్షణాల స్ఫూర్తితో మహేష్ బాబు పాత్ర 'రుద్ర'ను రాజమౌళి డిజైన్ చేశారు.

మహేష్ బాబు సరసన గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా 'మందాకిని'గా నటిస్తుండగా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' అనే శక్తివంతమైన విలన్ పాత్రలో కనిపిస్తారు. ప్రకాష్ రాజ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమాను ప్రత్యేకంగా 1.43:1 ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నారు. ఈ ఘనత సాధించిన మొదటి నాన్-ఇంగ్లీష్ చిత్రం ఇదే.

ప్రస్తుతం హైదరాబాద్‌లోని భారీ సెట్‌లో మహేష్ బాబుపై కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిన్ ఆధ్వర్యంలో ఒక అదిరిపోయే సాంగ్ షూట్ జరుగుతోంది. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే 80 శాతం పూర్తయిందని సమాచారం. అయితే ఈ పాట పూర్తి కాగానే మే నెల మొత్తం షూటింగ్‌కు లాంగ్ బ్రేక్ ఇవ్వాలని రాజమౌళి నిర్ణయించుకున్నారట.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567